
మీడియా టుడే

మంగళవారం, మార్చి 31, 2026

## "ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్"కు
# "శ్రీ బండారి రాజిరెడ్డి కారిడార్"గానామకరణం




ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన "ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్"కు "శ్రీ బండారి రాజిరెడ్డి కారిడార్"గా నామకరణం చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం.104కు సంబంధించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా సంబంధిత అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మా అన్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ బండారి రాజిరెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ ఈ నామకరణం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం సహకారం అందించాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. ఇదే విధంగా ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ మా కుటుంబానికి ×అఅఖఅ చీఫ్అశీఖశ్రీ జశీఅస్త్రతీవం పార్టీతో 50 సంవత్సరాల అనుబంధం ఉంది. మా తల్లి మల్లాపూర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ తరఫున వార్డ్ మెంబర్‌గా గెలిచి ప్రజలకు సేవలందించారు. మా అన్నగారు శ్రీ కీర్తి శేషులు బండారి రాజిరెడ్డి గారు కాప్రా మున్సిపల్ చైర్మన్‌గా, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యేగా, అలాగే Tirumala Tirupati Devasthanaం బోర్డు సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ తరఫున దీర్ఘకాలంగా సేవలందించారు. 2019లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన =వఋఖత్ష =వఎఎఎ గారి విజయం కోసం మా అన్నగారు శ్రీ కీర్తి శేషులు బండారి రాజిరెడ్డి గారు అహర్నిశలు కృషి చేశారు. 2014లో ఉప్పల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ తరఫున నేను పోటీ చేశాను. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి గా సేవలు అందించాను. 2023లో K. Chandrashekar Rao గారు బీఆర్ఎస్ పార్టీ తరఫున నాకు టికెట్ ఇచ్చారు. పోటీ చేసి ఎమ్మెల్యే గా గెలిచాను. మా అన్నగారు కాంగ్రెస్ పార్టీకి, ఉప్పల్ నియోజకవర్గానికి అందించిన సేవలను గుర్తించి, ఉప్పల్ నుండి నారపల్లి ఎలివేటెడ్ కారిడార్‌కు ఆయన పేరు పెట్టిన గౌరవనీయ ముఖ్యమంత్రి Revanth Reddy గారికి, అలాగే రాజ్యసభ సభ్యులు Vem Narender Reddy గారికి మా కుటుంబ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. కృతజ్ఞతలతో. బండారి ఫ్యామిలీ

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 6572 కేసులు పరిష్కారం

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 6572 కేసులు పరిష్కారమయ్యాయని, 77 సైబర్ క్రైమ్ కేసుల్లో 36 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 6572 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -764, ఈ పెట్టి కేసులు -1837, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు - 3971, సైబర్ కేసులు -77 పరిష్కరించడం ద్వారా 36,47,338/- రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఏకైక యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

### మల్లి బాబు యాదవ్,చిత్తారు సింహాద్రి యాదవ్





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఏప్రిల్ 5 వ తారీఖున ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఇటీవలజరిగిన ఖమ్మం జిల్లా స్థానిక సంస్థ ల ఎన్నికల లో గెలిచిన యాదవ కురుమసర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లు మున్సిపాలిటీ లలో గెలిచిన కౌన్సిలర్లు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో ఎమ్మెల్యే గా గెలిచిననవీన్ యాదవ్ కు జరిగే సన్మాన కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్,యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు కూసుమంచి లో సర్పంచుల, ఉప సర్పంచుల, మరియు జలగం నగర్ లో కౌన్సిలర్ల సమక్షంలో సన్మాన కార్యక్రమ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో 18 శాతం ఉన్న యాదవ కురుమ జనాభాకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, యాదవ కురుమల కు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గొర్రెల పెంపకం దారుల సంఘాలను నిర్లక్ష్యం చేసి అవినీతికి పాల్పడిందని, ఆ ప్రభుత్వాన్ని ధిక్కరించి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని మద్దతు పలకడం జరిగిందని కానీ ఇప్పటివరకుగొర్రెల సంఘాలకు యాదవ కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ విధమైన న్యాయం జరగలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి, సత్వరమే చర్యలు తీసుకుని ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్ను వెంకటరమణ, మెండే వెంకటేష్ చేగొమ్మ- బత్తుల వీర స్వామి, తురకగూడెం -బుర్ర కృష్ణ, మల్లేపల్లి -తెల్ల మేకల కనకయ్య, నరసింహుల గూడెం- కలికిని లింగయ్య,, కొత్తూరు లోడిగ నీలకంఠం, నేలపట్ల నూకల శోభన్ బాబు, లోడిగ వెంకటరమణ, కౌన్సిలర్లు బోయిన కుమారి, బుర్ర మహేష్, సాయి, లింగంపల్లి గౌరుమాళ్ళ,మలాది మల్లయ్య ఏర్పుల శ్రీనివాసరావు,వీరభద్రం తీగల నాగరాజు,శివ, చెన్ను రవి చిన్న యాదగిరి ఆడెపు ఉపేందర్, గడ్డం గంగయ్య బాలిని శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయం లో ఆహార విశ్లేషణపై రెండు రోజుల కార్యశాల




కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 30 :

నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయంలో ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఆహార విశ్లేషణ పద్ధతులు అనే అంశంపై రెండు రోజుల కార్యశాల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్ అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము వినియోగించే ఆహారంలో సమతౌల్యత ఎలా ఉందో తెలుసుకోవాలని మంచి ఆహారపు అలవాట్లు పెంచుకోవాలని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆహార విశ్లేషణ పై జరిగె ఈ కార్యశాల ఆహార పదార్థాల వల్ల జరిగే రసాయన, భౌతిక,సూక్ష్మజీవుల లక్షణాలను అధ్యయనం చేసే ప్రక్రియ అని దీనితో నాణ్యమైన ఆహారాన్ని గుర్తించడం సులభం అవుతుందని పోషక పదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల జరిగే ఉపయోగాలను గుర్తించడమే ఈ ఆహార విశ్లేషణ ప్రధాన లక్ష్యమని రెండు రోజుల కార్యశాల వల్ల విద్యార్థులు వివిధ ఆహార పదార్థాల యొక్క ఉపయోగాలను అనర్థాలను గుర్తించుకోవాలని తెలియజేశారు. ఫుడ్ సైన్స్ విభాగాధిపతి, కార్యశాల కన్వీనర్ డాక్టర్ జోసఫ్ రాజు మాట్లాడుతూ ఆహారాన్ని నిలువ చేసే పద్ధతులపై, ప్యాకేజింగ్ ప్రమాణాలపై అత్యంత మెలకువతో ఉండాలని దీని వలన ఆహార భద్రత ఏర్పడుతుందని వినియోగదారులు సురక్షితమైన ఆహారంతో ఆరోగ్యమైన జీవితాన్ని గడపవచ్చు అని తెలియజేశారు. ఈ రెండు రోజుల కార్యశాలలో నగరంలోని ఎస్.ఆర్.ఆర్ కళాశాల విద్యార్థులు జగిత్యాల లోని గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ విద్యార్థులు పాల్గొనగా అధ్యాపకులు

# మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ఇటీవల కాలంలో రాజీవ్ స్వగృహ జలజ ప్రాజెక్టు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హౌసింగ్ సొసైటీ దక్కించు కోగా ఈ ప్రాజెక్టు అనుకొని ఉన్న రిటైనింగ్ వాల్ పనులు ఈ వేసవి కాలం పూర్తి అయ్యే లోపు ముగించి రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కన ఏర్పాటు చేసే రహదారిని మరియు డ్రైనేజీ వ్యవస్థ ను అభివృద్ధి చేయవలసిందిగా ఈ రోజు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డా.విజయ్ కుమార్ ,టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ వల్లపు వెంకన్న, జిల్లా వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్,రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్. జైపాల్ , ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు




( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 30) అసెంబ్లీ ముట్టడికి వెళున్న బిఆర్ఎస్ నాయకులను గరిడేపల్లి పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. మాజీ సర్పంచులు, పార్టీ నాయకులను అడ్డుకోవడం పట్ల బిఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నాయకులు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపుతో వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కీతా రామారావు, మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, పిడమర్తి అంజి, మామిడి వెంకటేశ్వర్లు, కీతా నాగరాజు, నగేష్, చిట్యాల లింగయ్య, కాశి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ కృషితో మానకొండూర్‌లో సీసీ రోడ్డు పనులు



**మానకొండూర్.మార్చి30(మీడియా టుడే )**

మానకొండూరు మండల కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రివర్యులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జు+ూ నిధుల ద్వారా రూ. 4 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయబడిన విషయం తెలిసిందే. ఇట్టి నిధులతో మానకొండూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మరియు మానకొండూరు గ్రామ పంచాయతీ పాలకవర్గం, సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రివర్యులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, 2వ వార్డు మెంబర్ భాషబోయిన ప్రదీప్ యాదవ్, సోన్నకుల శ్రీనివాస్, నందగిరి బలరాం, కొండ్ర వరప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చ్ స్థలాలు అన్యకాంతం కాకుండా చూడాలి

**జగిత్యాల మీడియా టుడే- మార్చి 30**



సి ఎస్ ఐ చర్చ్ ట్రస్ట్ అసోసియేషన్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండ చూడాలని చర్చ్ ట్రస్ట్ సభ్యులు,రెవరెండ్ జీవ రత్నం చర్చ్ ఫాదర్ సోమవారం రోజున అడిషనల్ కలెక్టర్ కు ప్రజా వాణి లో పిర్యాదు చేశారు. ఇటీవల చర్చ్ సంబంధిత స్థలాలు కొంత మంది ఆక్రమించే ప్రయత్నాలు చేయగా ట్రస్టు సభ్యులు అడ్డుకున్నారు.. చర్చ సంబింధిత స్థలాల నుండి అక్రమంగా దారి చేస్తూ నడుస్తున్నారు..అలా చేయకుండా తగు చర్యలు తీసుకోవాల్సింది గా వినతి పత్రం సమర్పించిన సి ఎస్ ఐ చర్చ్ ట్రస్ట్ అసోసియేషన్ సభ్యులు

# ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండా

### అభివృద్ధి సంక్షేమం దిశగా బడ్జెట్

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : అభివృద్ధి సంక్షేమమే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2026–27ను ?3.24 లక్షల కోట్లతో ప్రవేశపెట్టి ఈ బడ్జెట్‌లో సంక్షేమం, వ్యవసాయం, నీటిపారుదలపై దృష్టి పెట్టారని అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ. .ప్రజల రుణం ?6 లక్షల కోట్లకు చేరినా ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అంగన్వాడి పిల్లలకు పౌష్టికాహారం అందించే దిశగా తొలిముద్ద పథకం అమలు చేయడం జరిగింది అని అన్నారు. అందులో భాగంగా ఉదయాన్నే పిల్లలకు అల్పాహారం కింద ఉప్మా, కిచిడి అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే గిగ్ వర్కర్ల రక్షణ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది అని దీని ద్వారా గిగ్ వర్కర్ లకు ఫెన్షన్, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రుల పోషణ బిల్లను ప్రవేశ పెట్టి ఆమోదించడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా తల్లిదండ్రులను చూడని ఉద్యోగుల జీతాల్లో నెలకు 10,000 కట్ చేసి తల్లిదండ్రులకు అందించడం జరుగుతుందని తెలిపారు. బీర్ఎస్ 10సంవత్సరాల్లో ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. ఉచిత బియ్యం, 200 యూనిట్ల విద్యుత్,రాష్ట్రంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా 1.15 కోట్ల కుటుంబాలకు ?5 లక్షల ఇన్సూరెన్స్‌లు అమలు చేస్తున్నామని,పాఠశాల స్థాయి విద్యార్థుల నుండి ఇంటర్ కళాశాల విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఎన్నికల హామీలు ఆరు(6) గారంటీలకు భారీగా నిధులు సమకూర్చారని ఉద్యోగు లందరికీ 1.2 కోట్ల ఇన్సూరెన్స్ క్యాష్ లెస్ హెల్త్ కార్డ్ పథకం ద్వారా మరియు యువతకు ఉపాధిని



అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్ సెంటర్‌ల ఏర్పాటుకు నిధుల కేటాయింపు తద్వారా హామీలు నెరవేర్చు తున్నామని అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అపారమైన విజ్ఞానవంతులు అని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. నేడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం భట్టి విక్రమార్క అత్యుత్తమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారనీ దాన్ని చూసి ఓర్వలేక, అంశాలవారీగా చర్చించే దమ్ము లేక ప్రతిపక్షాలు ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. సమర్థులైన నాయకులను గౌరవించడం నేర్చుకోకపోతే ప్రతిపక్షాలకు కాలమే సమాధానం చెబుతుంది అని హెచ్చరించారు.

# లయన్స్ క్లబ్ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం నిరుపేదలకు వరం

### -నగర మేయర్ కొలగాని శ్రీనివాస్





**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 30 :**

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ 320 జి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమం " మీల్స్ ఆన్ వీల్స్ " పేద ప్రజలకు వరంలాంటిదని ఇలాంటి అద్భుతమైన సేవలు చేస్తున్న క్లబ్ సభ్యులను అభినందించాల్సిన విషయమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు . సోమవారం "మీల్స్ ఆన్ వీల్స్" 1వ వార్షికోత్సవం సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కరీంనగర్ లయన్స్ క్లబ్ గత 365 రోజులుగా నిరంతరంగా వందలాది మంది నిరుపేదలకు పోషకాహారం అందించడం , సమాజ సేవ చేయడం పట్ల ఆకర్షితుడనై లయనిజంలో చేరానని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రధాన సేవా కార్యక్రమం " మీల్స్ ఆన్ వీల్స్" అన్న ప్రణాళిక విస్తరణ యొక్క వార్షికోత్సవం సోమవారం మధ్యాహ్నం పట్టణంలోని మార్కెట్ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన తెలంగాణ స్థూప సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించబడింది. నగర డిప్యూటీ మేయర్ సునీల్ రావు , 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, 66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమం ప్రాజెక్ట్ చీఫ్ అడ్వైజర్ లయన్ చిదుర సురేష్ సమక్షంలో నిర్వహించబడగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ లయనిజంలో చేరడం తో క్లబ్ యొక్క సేవా కార్యక్రమాలకు మరింత శక్తి , ప్రేరణ లభించిందని క్లబ్ సభ్యులు అన్నారు. 54 సంవత్సరాల చరిత్ర కలిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ తన నినాదం " సేవే మా ధర్మం "ను కొనసాగిస్తూ సమాజ సేవ లో ముందంజలో నిలుస్తుంది అన్నారు. గత 365 రోజులుగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో "మీల్స్ ఆన్ వీల్స్ " కార్యక్రమం నిరంతరంగా సేవలందిస్తూ ప్రతిరోజు వందలాది నిరుపేదలకు పోషకాహారం అందించి సమాజ సేవలో తన వంతు సింహభాగం ప్రదర్శించి మరొక్కసారి సేవా తత్పరతను చాటిందని నగర డిప్యూటీ మేయర్ సునీల్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లయన్ పెద్ద విద్యాసాగర్, కో చైర్మన్ లయన్ బొద్ల రవీందర్, క్లబ్ నాయకులు అధ్యక్షుడు లయన్ ముక్క శరత్ కృష్ణ, కార్యదర్శి లయన్ మ్యాడమ్ శివకాంత్, లయన్ బత్తు వినోద్ తదితరులు పాల్గొన్నారు.







# సిఎంఎలో మెరిసిన అఖిల నాగ రమ్య

### బెంగళూరు వేదికపై సత్తా చాటిన ఖమ్మం అమ్మాయి

### తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రతిఫలం





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : నగరానికి చెందిన విద్యార్థిని అర్వపల్లి అఖిల నాగ రమ్య జాతీయ స్థాయిలో నిర్వహించిన సి.ఎం.ఎ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి, బెంగళూరు వేదికపై ప్రశంసలు అందుకుని జిల్లా ఖ్యాతిని చాటింది. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నాగ రమ్య ఈ విజయంతో తల్లిదండ్రుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించడమే కాకుండా, అనేక మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది. ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంకు చెందిన అర్వపల్లి నగేష్––శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె అఖిల నాగ రమ్య చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరిచింది. మౌంట్ ఫోర్ట్ స్కూల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివి, పదో తరగతిలో 9.5 జీ పీ ఏ తో పాఠశాల టాపర్‌గా నిలిచింది. అనంతరం సాహితి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి,ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లోనూ అగ్రశ్రేణి ఫలితాలు సాధించింది. ఆమె ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా గుంటూరులో ని ప్రముఖ 'మాస్టర్ మైండ్' కాలేజీలో సి.ఎం.ఎ కోర్సులో చేర్పించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో అఖిల నాగ రమ్య జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించి, బెంగళూరులో జరిగిన గౌరవ కార్యక్రమంలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా అఖిల మాట్లాడుతూ, 'నా విజయానికి ప్రధాన కారణం నా తల్లిదండ్రులే,వారి కష్టం ప్రోత్సాహమే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి. నా విజయం వారికే అంకితమని గర్వంగా తెలిపింది. అఖిల నాగ రమ్య విజయం పట్ల స్థానికులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆమె చెల్లెలు యువ నాగశ్రీ ప్రస్తుతం గుంటూరులో చార్టెడ్ అకౌంటెన్సీ (సి.ఏ) కోర్సు అభ్యసిస్తుండటం కుటుంబంలో విద్యాపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. సంకల్పం, కృషి, కుటుంబ సహకారం ఉంటే ఎంతటి ఉన్నత స్థాయికైనా చేరుకోవచ్చని అఖిల విజయం సాధించి మరోసారి నిరూపించింది.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 36 ఫిర్యాదులు స్వీకరణ

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ . మీడియా టుడే , మార్చి 30**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... .ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు

# పండుగ వాతావరణంలో గ్రామసభ నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-గ్రామసభ నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి.**

**-ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలి.**

**-ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

పండుగ వాతావరణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ గ్రామసభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించాలని అన్నారు. గ్రామసభ నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని అన్నారు. మండల స్థాయి అధికారులను వివిధ గ్రామ పంచాయతీల్లో నిర్వహించే గ్రామసభలలో పాల్గొనేలా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల ప్రత్యేక అధికారులు కూడా గ్రామసభ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులందరు గ్రామ సభల్లో పాల్గొనే విధంగా ఆహ్వాన పత్రికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి గత 2.5 సంవత్సరాల కాలంలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన ప్రింటెడ్ మెటీరియల్ అందించాలని కలెక్టర్ తెలిపారు. అభయహస్తం గ్యారంటీ పథకాలు, సన్న బియ్యం సరఫరా వంటి అనేక పథకాలకు సంబంధించిన వివరాలు గ్రామ సభలో ప్రజల ముందు వినిపించాలని అన్నారు. పండుగ వాతావరణంలో గ్రామ సభలు జరగాలని, దానికి అనుగుణంగా ఎల్.ఈ.డి. స్క్రీన్, సౌండ్ సిస్టం, స్టేజీ డెకరేషన్ ఉండాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర గీతంతో గ్రామ సభ ప్రారంభం అవుతుందని, అనంతరం సీఎం సందేశం, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలు తెలియజేయడం, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయడం, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవడం, ప్రజా ప్రతినిధుల సందేశంతో కార్యక్రమం ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సభ నిర్వహణకు ప్రతి గ్రామానికి బడ్జెట్ వచ్చిందని, ఈ నిధులు వినియోగిస్తూ గ్రామసభ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, పంచాయతీ అధికారి ప్రత్యేకంగా గ్రామ సభల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు

# వన మాల కుంటను బతుకమ్మ కుంటగా
# మినీ స్టేడియంగా చేసుకుందాం

**కుక్కలు , కోతుల నివారణ కు కృషి చేస్తాము**

**-సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మీడియా టుడే మార్చి 30**
:కొడకండ్ల మండల కేంద్రంలో నీ వన మాల కుంట ను బతుకమ్మ కుశీటగా , మినీ స్టేడియం గా అభివృద్ధి చేసు కుందాం అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోనీ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభ సమావేశం లో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎంతో వైభవోపేతంగశీ గా బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు గాను, మినీ స్టేడియం గా అభివృద్ధి చేసుకోవడం కోసం గ్రామ సభ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు వివరించారు. గ్రామం లో ప్రధాన సమస్యగా ఉన్న వీధి కుక్కలు, కోతులను పట్టించేందుకు గ్రామ ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరారు. త్వరలోనే ఈ సమస్య కు పరిష్కారం చూపించాలని భావిస్తున్నట్లు అన్నారు.అలాగే పరిశుధ్య పనులు, డ్రైనేజీ సమస్యలు, తాగునీరు , గ్రామంలో సులాబ్ కాంప్లెక్ ఏర్పాటు, అంగడిలో కనీస వసతులు, అదనపు కరెంట్ పోల్స్, ఇతర పనులను గ్రామ సభ దృష్టికి తెచ్చిన అంశాలను ప్రత్యేక దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే సహకారం తో, గ్రామపంచాయతీ నిధుల ద్వారా చేస్తున్నామని అన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ(ఎం) ధర్నా

**2 డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు**

**మొక్కజొన్న,ధాన్యం కొనుగోలు కేంద్రాలనువెంటనే ప్రారంభించాలి**

**నేలకొండపల్లి మార్చి 30 మీడియా టుడే**
యాసంగి సీజన్ పంట ఉత్పత్తులు రైతుకు చేతికి అందుతున్న సమయంలో తక్షణమే ప్రభుత్వం స్పందించి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రైతులకు ధాన్యం మొక్కజొన్న పంట ఉత్పత్తులు చేతికందిన సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు గత్యంతరం లేక దళారులకు అమ్ముకొని తీవ్రంగా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న ఎకరానికి 25 కుంటాల పరిమితి అనే నిబంధనను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తగిన మద్దతు ధరలను చెల్లించాలన్నారు. అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి దళారుల




నుండి మోసపోకుండా తగిన మద్దతు ధరలతో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కు అందించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, ఇంటూరి అశోక్, దుగ్గి నరసింహారావు, పెద్దిరాజు నరసయ్య, బలుసు ప్రమీల, రాసాల నవీన్, ఎలమద్ది లెనిన్, పెదపాక మల్లేశ్వరరావు, కాల్వ కోటేశ్వరరావు, పొన్నం శివరాజు, పాపినేని బాబు, నున్న మధుసూదన్, ఎస్.కె మహిముద్, తెల్లమేకల శేషుబాబు, గురజాల వెంకటేశ్వర్లు, గురజాల ఉపేందర్ రావ్, డేగల హరిప్రసాద్, నెల్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**జిల్లాలోని కేజీబీవీలు, టీజీఎంఎస్ రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు 20 ఫ్రీజర్ల పంపిణీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే , మార్చి 30**
విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లాలోని జిల్లాలోని 13 కేజీబీవీలు, ఏడు టీజీఎంఎస్ హాస్టళ్లకు కలిపి 20 ఫ్రీజర్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక చొరవతో సమకూర్చారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆయా విద్యాలయాల బాధ్యులకు కలెక్టర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తుందని వివరించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని విద్యాలయాల విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు, సేవలు అందిస్తుం దని తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు గత చలికాలంలో విద్యార్థులకు వేడి నీళ్లు అందించేందుకు ఇప్పటికే గీజర్లు అందించామని గుర్తు చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహార పదార్థాలను అందించేందుకు ఫ్రీజర్లు ఈరోజు ఆయా రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్ల బాధ్యులకు అందజేసినట్లు తెలిపారు.ఈ ఫ్రీజర్ల ద్వారా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు , కూరగాయలు పాడైపోకుండా నిల్వ చేసుకోవచ్చునీ, పాలు, ఆకు కూరలు, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు స్వచ్ఛంగా అందించే అవకాశం ఉందని తెలిపారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో శుభ్రమైన ఆహారం పదార్థాలు అందించడం, వ్యర్థాల నిర్వహణ, వసతి గృహాలలో మెరుగైన జీవన వాతావరణం కల్పించడానికి ఇన్సినరేటర్, వంటపాత్రలు కూడా గతంలో అందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీవో పద్మజ, స్పెషల్ ఆఫీసర్స్, కేర్ టేకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ జీరో వేస్ట్ డే పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి అంతర్జాతీయ జీరో వేస్ట్ డే పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వైల్డ్ లైఫ్ చాలా పెరిగిందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అధికంగా వాడటం వల్ల వైల్డ్ లైఫ్ దెబ్బతింటుందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ జీరో వేస్ట్ డే భారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీరో వేస్ట్ కాన్సెప్ట్ పై ఉచితంగా ప్రచారం




కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నివారించడం, తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించడం, రీ యూజబుల్ బాక్స్, బాటిల్స్ వినియోగం వల్ల చాలా మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదకాలంలో ఆసరాకు సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాలు సిద్ధం

**వేసవిలో పశుగ్రాస కొరత అధిగమించడానికి పశుపోషకులకు మంచి అవకాశం.**

**:డా పి పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్**



**కోదాడ, మార్చి 30 (మీడియా టుడే)–:**
పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాల అందుబాటులో ఉన్నాయి కావున పశుపోషకులు సద్వినియోగం చేసుకోగలరని ప్రాంతీయ వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్య అన్నారు. అనంతరం డాక్టర్ పి పెంటయ్య మాట్లాడుతూ వేసవి వస్తుందంటేనే పశుపోషకుల గుండెల్లో భయం మొదలవుతుంది. భగ భగ మండే ఎండలతో పోటీగా మండే గడ్డి ధరలకు, గడ్డి కొనలేక, పశువుల్ని బైట తోలి మేపడానికి పచ్చిక లేక, ఎండ తాకిడి ఒక వైపు రోడ్డు ప్రమాదాలు, కరెంట్ తీగలు నీరు నిండిన బావులు ఒక వైపు పశువుల ప్రాణాలు తీయడానికి సిద్ధంగా ఉండడమే భయానికి కారణం. ఇలాంటి విపత్కర పరిస్థితులను అధిగమించడానికి పంట కోయగానే భూమి వనరులు ఉన్న పశుపోషకులు గడ్డి జొన్న పెంచుకొని వేసవిలో గడ్డికొరత అధిగమించడానికి ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను పశువైద్యశాలల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచింది అన్నారు. అన్ని కాలాలను తట్టుకొని పెరిగే ఈ గడ్డి జొన్న భూమి ఉన్న రైతులతో పాటు భూమిలేనివారు కౌలు భూమిలో కూడా వేసుకోవచ్చని గడ్డి కొనడం కంటే పెంచిన ఖర్చు చాలా తక్కువని సూచించారు. ప్రత్యేకమైన పశుగ్రాస జొన్న గడ్డి పశువులకు కావలసిన శక్తి పీచు ఇతర మూలకాలు కలిగిన బలమైన పచ్చిమేత అని ఏపాటి కొద్దిగా సౌకర్యాలున్నా రైతులు ఆలస్యం చేయకుండా గడ్డిజొన్న సాగుచేసుకోవాలని అన్నారు. పశువుకి ఆరోగ్యం, పాలదిగుబడి పుష్కలం, రైతుకేమో అదనపు ఆదాయం పశోషకులకేమో ఖర్చు తగ్గి లాభాలను పెంచే పచ్చి పశుగ్రాసాన్ని ప్రతి ఒక్కరూ వేసుకోవాలని సూచించారు. 5 కిలోల ప్యాకింగ్ తో ఉన్న గడ్డి జొన్నలు అసలు ధర కాగా. రూ 435/ కాగా రూ. సబ్సిడీ పోను. రూ 109 /– అందివ్వడం జరిగిందని చెబుతూ గడ్డిజొన్నలకు వచ్చే రైతులు ఆధార్ కార్డు, చరవాణి నెంబరు తీసుకు రావాలని, ఈ వివరాలను అదే రోజు భారత్ పశుదాన్ అప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని, తద్వారా అంతర్జాలం ద్వారా సైతం ఈ వేసవిలో ఎంత గడ్డి అదనంగా పెంచారు ఎన్ని పశువులకు లబ్ధి చేకూరింది అన్న విషయాలు ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది అన్నారు.పశుపోషకుల అవగాహనా కార్యక్రమములో కోదాడ మండల పశువైద్యాధికారి డా బుక్యా మధు, సిబ్బంది రాజు, సాగర్, రాజేష్ వివిధ మండలాల పశుపోషకులు పాల్గొన్నారు.

# చెల్పూర్ గ్రామంలో బాలికలకు ఉచితంగా హెచ్‌పివి వ్యాక్సిన్ పంపిణీ

**-హ్యూమన్ పాపిలోమా వైరస్ సంబంధించిన వ్యాక్సిన్ పంపిణీ**

**-చెల్పూర్‌లో సర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు చేతుల మీదుగా హెచ్ పి వి వ్యాక్సిన్ ఇనాగ్రేషన్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 30**
కరీంనగర్ జిల్లా హుజ రాబాద్ మండల్ చెల్పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రం లో ప్రజలం దరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కొని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం మహి ళలు ఎక్కువగా ఎదుర్కొం టున్న గర్భాశయ ముఖ క్యాన్సర్లు కేసులు ఎక్కువ అవ్వడంతో ప్రజలందరి కొరకై హ్యూమన్ పాపిలోమా వైరస్ సంబంధించిన వ్యాక్సిన్ ఉచితంగా అందజేయాలని ఆదేశించడం జరిగిందని గ్రామ సర్పంచ్ అన్నారు. సోమవారం చెల్పూర్ గ్రామ లో పి ఎస్ హాస్పిటల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు చేతుల మీదగా హెచ్పీవీ వ్యాక్సిన్ ఇనాగ్రేషన్ చేయడం జరిగింది . ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పిల్లల్లో ముఖ్యంగా 14 సంవత్సరాల అమ్మాయిలలో ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించడం ఎంతగానో అవసరమని ఈ వయసులో వేసుకుంటే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాల నుంచి రక్షణ కలుగుతుందని చెప్పారు. కొంతమంది వ్యాక్సిన్ కు భయపడుతున్నారు కానీ ఇది పూర్తి సురక్షితమైన వ్యాక్సిన్ అని, అన్ని రకాల పరీక్షించబడిందని , ఇలాంటి వ్యాక్సిన్లు ప్రధమంగా వేయించుకోవడం వల్ల తదుపరి వచ్చే తీవ్రమైన వ్యాధుల నుండి సంరక్షించుకోవడానికి వీలవుతుందని, కాబట్టి మన గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి యొక్క పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు తీసుకునే చిన్న నిర్ణయం రేపటి పెద్ద ప్రమాదాన్ని నివారిస్తుందని అన్నారు. పూర్తి విశ్లేషణ తో ప్రజలందరికీ అవగాహన తీసుకురావడం జరిగింది అని ఈ వ్యాక్సిన్ని ప్రజలందరికీ అందజేయడంలో పూర్తి సహకారం ఉండాలని సర్పంచ్ వైద్య సిబ్బందికి, ఆశ వర్కర్ల తెలియజేస్తూ పూర్తి సహకారం ప్రజలకు అందాలంటూ తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య డాక్టర్ తులసీదాస్ , ఇతర వైద్య సిబ్బంది , జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం అనురాధ , ఉప సర్పంచ్ , పలు వార్డు సభ్యులు , తల్లిదండ్రులు మరియు పిల్లలు పూర్తి ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ తెలిపారు.

## కాణిపాకం గ్యాస్ ఏజెన్సీపై డీసీఎస్ఓ , ఖమ్మం పరిశీలన, లబ్ధిదారుల సౌకర్యానికి తక్షణ చర్యలు

**-జిల్లా పౌరసరఫరాల అధికారి ఖమ్మం.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

వైరా మండలంలోని కాణిపాకం గ్యాస్ ఏజెన్సీని నేడు డీసీఎస్ ఓ , ఖమ్మం వారు స్వయంగా సందర్శించి పరిశీలన నిర్వహించారు. ఏజెన్సీ నిర్వహణలో అశ్రద్ధ కారణంగా లబ్ధిదారులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారని పరిశీలనలో వెల్లడైంది.ఈ నేపథ్యంలో డీసీఎస్ ఓ, వారు సేల్స్ ఆఫీసర్ (ఐఓసీల ) వారితో నేరుగా మాట్లాడి, తక్షణమే వేరే ఏజెన్సీల ద్వారా గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా గ్యాస్ సరఫరా అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా తప్పనిసరి

**బీసీ సంఘాల డిమాండ్**

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల సైదులు ముదిరాజ్**




**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 30)**

పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్‌కోటా తప్పనిసరిగా కల్పించాలని జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి తోకల సైదులు ముదిరాజ్ డిమాండ్ చేశారు. మండల విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు పాలన వ్యవస్థలో వెనుకబడిన వర్గాల మహిళలకు సరైన ప్రాతినిధ్యం దక్కకపోవడం ఆందోళనకరమని తెలిపారు.దేశ జనాభాలో మహిళలు దాదాపు 40 శాతం ఉన్నప్పటికీ, రాజకీయ రంగంలో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీ మహిళలు సామాజిక--ఆర్థిక రంగాల్లో ఇంకా వెనుకబడి ఉండటంతో, వారికి ప్రత్యేక అవకాశాలు కల్పించకపోతే నిజమైన సమానత్వం సాధ్యమవదని అన్నారు.ఇప్పటి వరకు కొద్ది వర్గాలకే అధికారాలు కేంద్రీకృతమయ్యాయని, భవిష్యత్తులో అన్ని వర్గాల మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు లభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. బీసీ మహిళలకు ప్రత్యేక సబ్‌కోటా కల్పించడం ద్వారానే సామాజిక న్యాయం ప్రతిష్ఠించబడుతుందని సైదులు స్పష్టం చేశారు.మహిళా రిజర్వేషన్ బిల్లులో కేంద్ర ప్రభుత్వం తక్షణ సవరణలు చేసి బీసీ మహిళలకు ప్రత్యేక కోటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, విఫలమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధికి కేంద్రం దృష్టి సారించాలి

**ఖమ్మం పార్లమెంటు సభ్యుడు రఘురాం రెడ్డి**

**నేలకొండపల్లి మార్చి 30**
**మీడియా టుడే**



జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో నేలకొండపల్లి బౌద్ధ సోఫాను చేర్చాలని సోమవారంలోక్‌సభలో 377 నిబంధన ద్వారా ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రఘురాం రెడ్డి ప్రస్తావించారు లోక్‌సభలో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రాచీన వారసత్వ కట్టడాన్ని సంరక్షించేందుకు తక్షణ చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు.చారిత్రక ప్రాముఖ్యత ఉన్న స్తూపంనేలకొండపల్లి బౌద్ధ స్తూపం అని ఆయన పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ముఖ్యమైన బౌద్ధ వారసత్వ క్షేత్రంగా నిలిచిందని . శాతవాహన, ఇక్ష్వాకు రాజవంశాల కాలంలో (క్రీ.శ. 3-4 శతాబ్దాలు) ఇది వికాసం సాధించినట్లు పురావస్తు పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నా రు . తవ్వకాలలో మహాస్తూపాలు, విహారాలు, ఇటుక నిర్మాణాలు, బుద్ధ విగ్రహాలు, రోమన్-భారతీయ నాణేలు వెలుగులోకి రావడం దీని ప్రాధాన్యతను మరింత స్పష్టంచేస్తోందని .సదుపాయాల కల్పన అవసరంఇంత ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఈ స్థలం ఇప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. బౌద్ధ స్తూపం వద్దసరైన రహదారులు, సూచిక బోర్డులు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలు లేవని, సంరక్షణ లోపంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయని కూడా సూచించారు.జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చాలిపురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమగ్ర సంరక్షణ చేపట్టాలని, స్థలంలో మ్యూజియం. ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు.జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చితే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రఘురాం రెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ వారసత్వ కట్టడాన్ని పరిరక్షిస్తూ, తెలంగాణలో సాంస్కృతిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: మార్చ్ 30**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టరు (143) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ అండ్ సర్వే స్పెషల్ డిప్యూటి కలెక్టర్ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలి

**డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళికేరి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్**
**మీడియా టుడే,మార్చి 30, 2026:**



జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇండ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని, మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్ (మండలాల) వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, 300 ఇళ్లకు / 750-800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని, ఎన్యుమరేటర్ బ్లాక్/ హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సుమారుగా 1 వేయి 899 మంది (10 శాతం అదనం తో కూడిన) ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికారి పాపయ్య, ఉపగణాంక అధికారి, అదనపు జనగణన అధికారి రాజేందర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ని నగర్ మేయర్‌ని చేసిన ఘనత సిపిఐదే

**మూడ్ గణేష్ - కమ్యూనిస్టు పార్టీలోనే సామాన్యులకు గౌరవం : బాగం**

**-కమ్యూనిస్టు పార్టీ ఆదరణ మరువలేనిది మేయర్: మూడ్ గణేష్ -కొత్తగూడెం మేయరు ఘన సన్మానం**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

కమ్యూనిస్టు పార్టీలోనే సామాన్యులకు గౌరవం ఉంటుందని మారిన రాజకీయ సామాజిక పరిస్థితుల్లో సామాన్యులకు సైతం ఉన్నత పదవులు కమ్యూనిస్టు పార్టీలోనే లభిస్తాయని హేమంతరావు తెలిపారు. ఎన్నికలు అంటేనే డబ్బు ఖర్చు చేయడం సామ దాన దండోపాయాలకు వేదికగా మారిన ఈ రోజుల్లో సామాన్యమైన వ్యక్తిని మేయర్ను చేసి కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షమేనని రుజువు చేసిందన్నారు. ఇటీవల జరిగిన కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ పక్షాన మేయర్గా ఎన్నికైన మూడ్ గణేష్ను సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు, బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టు పార్టీ ఎజెండా అని అందుకు అనుగుణంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రణాళికాబద్ధ కార్యాచరణ, అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలన్నారు.సన్మాన గ్రహీత మూడ్ గణేష్ మాట్లాడుతూసామాన్యమైన కార్యకర్తగా ఉన్న తనకు కమ్యూనిస్టు పార్టీ ఒక అద్భుత అవకాశాన్ని కల్పించిందని నాలాంటి సామాన్యులకు అవకాశాలు ఇచ్చి ఉన్నత స్థానాలకు చేర్చడం కమ్యూనిస్టు పార్టీలోనే సాధ్యమన్నారు. తనకు వచ్చిన ఈ అవకాశంతో పేదల అభ్యున్నతికి ముఖ్యంగా కొత్తగూడెం కార్పోరేషన్ అభివృద్ధికి శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాతో కలిసి కృషి చేస్తానన్నారు. సిపిఐ జిల్లా సమితితో పాటు వివిధ మండల సమితులు, ప్రజా సంఘాలు మేయర్ గణేష్ తో పాటు విజయంలో కీలక భూమిక పోషించిన ఎస్ కె సాబీర్ పాషాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు కె. నారాయణ, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా - సంఘాల బాధ్యులు, మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల జిల్లా స్థాయి ఎంపికలు పూర్తి

**జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ /**
**మీడియా టుడే,మార్చి 30, 2026:**



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడా పాఠశాలలలో ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా మైదానం (జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వెనుక, బస్టాండ్ సమీపంలో) లో నిర్వహించగా, ఆన్ లైన్ లో ముందస్తుగా నమోదు చేసుకున్న అర్హులైన విద్యార్థులు పాల్గొన్నారని, ఎంపికలలో భాగంగా అభ్యర్థులకు శారీరక కొలతలు (ఎత్తు, బరువు), మోటార్ నైపుణ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6 ఐ 10 మీటర్ల షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 1 కిలో మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్ల పరుగుతో పాటు వైద్య పరీక్షలు (ఏజ్ వెరిఫికేషన్) నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

## బగ్గుమన్న పాత కక్షలు కర్రలతో ఇరువర్గాల దాడి



**కోదాడ, మార్చి 30 (మీడియా టుడే)-:**
మండల పరిధిలోని అడ్లూరు పునరావాస కేంద్రంలో జరిగిన గ్రామసభలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి గత గ్రామసభలో చర్చించుకున్న విషయాల పురోగతిపై సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచ్ గువ్వల శిరీష అధ్యక్షుతన జరిగిన సమావేశంలో గ్రామంలోని పలు అంశాలపై చర్చిస్తుండగా వాగ్వాదం చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ఉపసర్పంచ్ తన అనుమతి లేకుండా నిధులు ఎలా విత్ డ్రా చేస్తారని ఆరోపించారు. సర్పంచ్, ఉప సర్పంచ్ జాయింట్ చెక్ పవర్ అంశం, గ్రామంలోని దేవాలయ నిర్మాణం, ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన అంశాలపై ఇరు వర్గాలకు తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాలు కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఇరువర్గాలను అదుపు చేసి చదరగొట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## గోపినగర్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి కుస్తీ పోటీలు

### రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు 18 మంది ఎంపిక



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చి 30:**
రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లా స్థాయి అండర్ 20 పురుషులు, మహిళల కుస్తీ పోటీలు ఘనంగా జరిగాయి. తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్ బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్ సింగ్, అభిషేక్, జయ కిషన్ యాదవ్, సోమనాథ్ రెడ్డి, మహిళలు అపూర్వ, లక్ష్మి, శ్రీనిధి, రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధ కేజీల పోటీల్లో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా ధనుంజయ్, సందీప్ చరణ్, సంపత్ కుమార్, దీప్ సింగ్, రవి కిరణ్, అభిరామ్ రెడ్డిలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మీరందరూ ఏప్రిల్ 2వ తేదీ కామారెడ్డి లో జరగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజి కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, మూల వెంకటేష్ గౌడ్, దుర్గం వీరేశం గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, కాటా నరసింహ గౌడ్, కొమరగౌని వెంకటేష్ గౌడ్, పుట్ట వినయ కుమార్ గౌడ్, బెజగం కేశవులు, లీలానంద్ గౌడ్, గోపాల్ యాదవ్, కలివేముల వీరేశం గౌడ్, పుట్ట శ్రీకాంత్ గౌడ్, గఫూర్, పవన్ గౌడ్, నర్సింహా తదితరులు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. కుస్తీ అంటే భారతీయ ప్రాచీన మల్ల యుద్ధామని, ఒలంపిక్స్ లోను ప్రాధాన్యతను సంతరించుకున్న అన్నారు. అలాంటి కుస్తీ వైపు యువత అడుగు లు వేయడం అభినందనీయమని అన్నారు. లింగంపల్లిలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించిన తుల్జా భవాని వ్యాయామశాల నిర్వాహకులు లచ్చుమొళ్ల పాండు గౌడ్, వారి కుమారులు అరవింద్ గౌడ్, మోహన్ గౌడ్, రోషన్ గౌడ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కే.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పాండు, ఉపాధ్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్ సింగ్, కుస్తీ ప్రముఖులు రాజు, శ్రీధర్, రాజ్ కుమార్, సుధాకర్, రమ్య, శ్రీనివాస్, విశ్వంభర్ సింగ్, నవీన్, ప్రకాష్ సింగ్ బస్తీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు.

## గూడూరు మండల కొత్త సిఐగా వర్స వినయ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**మీడియా టుడే (మహబూబాబాద్ మార్చ్ 30)**



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కొత్తగా నియమితులైన సి.ఐ. వర్స వినయ్ కుమార్ ఈ రోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గూడూరు ఎస్ ఐ గిరిదర్ రెడ్డి మరియు పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సి.ఐ. వినయ్ కుమార్ మాట్లాడుతూ, గూడూరు పరిధిలో శాంతి భద్రతలను కాపాడటానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. అలాగే ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్‌ను కొనసాగిస్తూ, చట్ట అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఇక, గూడూరు మాజీ సి.ఐ. జి. సూర్య ప్రకాశ్ బదిలీపై ఇతర స్థానానికి వెళ్లినట్లు అధికారులు వెల్లడించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 30, 2026:**
జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 2026-27 సంవత్సరానికి గాను పార్ట్ 1 కొరకు 1 కోటి 6 లక్షల 96 వేల 992 రూపాయల బడ్జెట్ అంచనా రూపొందించడం జరిగిందని, పార్ట్ 2 కొరకు 1 కోటి 66 లక్షల 13 వేల రూపాయల బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలకు ఆర్ఆర్ఆర్ఎల్ఎఫ్ మ్యాచింగ్, నాన్ మ్యాచింగ్ పథకం నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కొరకు అవసరమైన పుస్తకాలు సమకూర్చడం జరుగుతుందని, వేసవి అయినందున గ్రంథాలయాలలో ఎ.సి., కూలర్లు, వాటర్ మోటార్, గ్యాస్, సి సి కెమెరాలు ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు, గ్రామపంచాయతీలలో గ్రంథాలయ పన్ను చెల్లింపులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగుల కొరకు ప్రత్యేక వసతుల కల్పన, కావలసిన పుస్తకాలు, కంప్యూటర్, హెడ్ ఫోన్లు, స్పీకర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం, శాఖా గ్రంధాలయాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన: నందిని విక్రమార్క

### కుమారుని వివాహం సందర్భంగా కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

**మీడియా టుడే మధిర:**
మధిర భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో సోమవారం మున్సిపాలిటీ కార్మికులకు మల్లు నందిని విక్రమార్క నూతన వస్త్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్తు శాఖ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క ఆధ్వర్యంలో వారి కుమారుని వివాహ శుభ సందర్భంగా మధిర పుర పట్నంలోని మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాలను ఆమె చేతుల మీదగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన కుమారుని వివాహరి రిసెప్షన్ కార్యక్రమం ఐదో తారీఖున ఖమ్మం నగరంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న తరుణంలో మధిర పట్టణ మండల నియోజకవర్గ ప్రజలు ఈ శుభ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించాలని ఆమె కోరారు. మున్సిపాలిటీ కార్మికులు పట్టణ అభివృద్ధిలో కీలకపాత్ర పోస్తున్నారని వారి సేవలు గుర్తింపుగా ఈచిరుకానుక అన్నారు. నూతన వస్త్రాలు అందుకున్న కార్మికులు నందిని విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన ధనికుమార్, కమిషనర్ సంపత్ కుమార్, కాంగ్రెస్



పార్టీ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,కర్నాటి రామారావు ,పులిబండ్ల చిట్టిబాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్,పట్టణ కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమటినవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వర రెడ్డి, చిలువేరు బుచ్చి రామయ్య, నిడమానూరి వంశీకృష్ణ, పారుపల్లి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఆశాల అక్రమ నిర్బంధన పై నిరసన రాస్తారోకో

### రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధ లను నిరసిస్తూ రాస్తారోకో - ఆశాలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

### సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ రావు

**మీడియా టుడే మధిర:**
ఎన్నికల సమయంలో ఆశాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హైదరాబాదులో శాంతియుతంగా నిర్వహించుకునే కార్యక్రమాన్ని అడ్డుకొని కార్మికులను అక్రమ నిర్బంధ అరెస్టులు చేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ రావు తీవ్రంగా ఖండించారు. సిఐటియు కో కన్వీనర్ దూదిగం బసవయ్య అధ్యక్షతన సోమవారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్లో నిరసన రాస్తారోకో నిర్వహించారు. అక్రమ నిర్బంధనల పై ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ అనేక పోరాటాలు చేశారని ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోవడంతో నిర్లక్ష్యానికి నిరసిస్తూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వేతనం, ఉద్యోగ భద్రత గతంలో ఇచ్చిన హామీలు పరిష్కరించాలని మార్చి 28న హైదరాబాద్ ఇందిరాపార్కకు శాంతియుత ధర్నాకు వెళ్తుంటే ఎక్కడికక్కడ అరెస్టులు చేయటం, వాహనాల్లో ఎక్కించడం, ఆశలపై ప్రభుత్వం ధమన కాండకొనసాగించిందని అది దుర్మార్గం అమానవీయమన్నారు. అడుగడుగునా పోలీసులు అడ్డుకొని అన్ని మార్గాలు మూసివేసిన లెక్కచేయకుండా చేదించి హైదరాబాద్కు చేరుకొని కార్యకర్తలు సభను విజయవంతం చేశారని ఇది వారి ఆవేదనకు నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడి ప్రజా పాలన



అందిస్తామన్న ప్రభుత్వం ఆశాలు తమ సమస్యలు పరిష్కరించాలని అడిగినందుకు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ఘాని చేస్తుందని దుయ్యబట్టారు. కార్మికుల పట్ల వారి సమస్యల పట్ల ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోకపోతే భవిష్యత్తులో ఉధృత పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, సంధ్యారాణి,రమాదేవి, ధనలక్ష్మి,నాగమణి,ఆంగోతు నాగమణి, ఆశ వర్కర్లు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 30, 2026:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 6 చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఉన్నాయని, జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని, అనాథ పిల్లలను గుర్తించి వారిని తగిన వసతి గృహాలలో చేర్పించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల



కార్మికులను గుర్తించి వారికి తగిన పారితోషకం ఇప్పించాలని, 14 సంవత్సరాల లోపు బాల బాలికలను పాఠశాలలలో చేర్పించాలని, ఇటుక బట్టీల దగ్గర ఉండే పిల్లలకు పని దగ్గర ప్రదేశాలలో పాఠశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనాథ పిల్లలు, డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయా వసతి గృహాలలో చేర్పించాలని, చైల్డ్ హెల్ప్ లైన్ కు అందే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి , అదనపు గిరిజన సంక్షేమ శాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్‌లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్





**జగిత్యాల మీడియా టుడే - మార్చు 30**

జగిత్యాల పట్టణం లో ట్రాఫిక్ , టౌన్ పోలీసుల ఆద్వర్యం లో ఈ రోజు ద్విచక్ర వాహనాలు నడుపుతున్న దాదాపు 50 మంది మైనర్ లను పట్టుకున్న ట్రాఫిక్ మరియు పట్టణ పోలీసులు..ట్రాఫిక్ పోలీసుస్టేషన్ తరలించి కౌన్సిలింగ్ నిర్వహించిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్.. సందర్భంగా ఆయన మాట్లాడుతూఇక పై మైనర్ లు వాహనాలు నడిపి నట్లు ఐతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వాహనాలు ఎవరి పేరు పై ఉంటే వారి పై కూడా కేసు నమోదు చేస్తామని మొదటి సారి కబ్బటి హెచ్చరించి వదిలేస్తున్నామని తెలిపిన సర్కిల్ ఇన్స్పెక్టర్

## నిరాహార దీక్షకు హాజరైన ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

హైదరాబాదులో జరగబోయే నిరాహార దీక్షకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్.వి.ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత. జిల్లా సీనియర్ నాయకులు పొట్ట పెంజర వెంకటరత్నం మాదిగ కుక్కల రాములు మాదిగ మేకల వెంకటేశ్వర్లు మాదిగ తగరం ఆదాము మాదిగ లంక నరసింహారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మధిర మార్కెట్ యార్డులో సమీక్ష సమావేశం

### రబి పంటను మార్క్ పెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి

**మీడియా టుడే మధిర :**



బడ్జెట్ ఆదాయ వ్యయాలు గురించి పలు అంశాలపై మార్కెట్ యాడ్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం బండారు మాట్లాడుతూ భవిష్యత్తులో మార్కెట్ యార్డ్ ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో అన్ని విధాల అభివృద్ధి చేసి రైతులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో మార్కెట్ యార్డును రెగ్యులర్ మార్కెట్ గా చేయుటకు డిప్యూటీ సీఎం అనుమతి ఇచ్చినందున వారికి కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రవి పంట నుంచి మార్క్ పెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో సెక్రెటరీ కె చంద్రశేఖర రావు, సూపర్వైజర్ డి దినేష్ కుమార్,వైస్ చైర్మన్ ఏలూరు సత్యనారాయణ రెడ్డి,డైరెక్టర్లు వేమిరెడ్డి అనురాధ, గుడేటి బాబురావు,తూములూరి రాజా, వంగల రామారావు, వేల్పుల చెంచయ్య, యన్నం పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకుల అరెస్టు




**మీడియా టుడే న్యూస్ ప్రతినిధి శేఖర్ రెడ్డి, మార్చ్30**

సూర్యాపేట జిల్లా నడిగూడెం గ్రామ బిఆర్ఎస్ నాయకుల పై అక్రమ అరెస్టులు కేసులు బనాయస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. మధ్యాహ్న భోజన వర్కర్ లకు బిల్లు లు పెండింగ్ బకాయిలు చెల్లించటలేదు ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదు అని శాంతియుతంగాఅసెంబ్లీ ముట్టడికి వెళ్తుటే అందులో భాగంగా ఈరోజు ఉదయం 5:30ని.. లకు నిమిషాలకు మార్గమధ్యలో అడ్డుకొని బి ఆర్ ఎస్ నాయకుల్ని నడిగూడెం పోలీసులు అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులు, ఎన్ని చేసినా ప్రజల తరపున ఉద్యమాలు ప్రజా పోరాటాలు చేపడుతామని బి ఆర్ ఎస్ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ అన్నారు. అరెస్ట్ అయిన వారిలో.బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్.బి ఆర్ ఎస్ మండల ఉద్యమ నాయకులు. వీస రఫీ. మండల మైనార్టీ నాయకులు ఎస్కే జలీల్.బి ఆర్ ఎస్ నాయకులు శ్రీరాముల శేషు. 4వవార్డ్ సభ్యులు పాలబోయిన నాగరాజు.తదితరులు పాల్గొన్నారు.

# పొరపాటు వ్యాఖ్యలు కాదు దయలేని వ్యాఖ్యలు

## తిన్నది అరగని వర్గాల ఆందోళన



**నేలకొండపల్లి మార్చి 30 మీడియా టుడే**

సమాజంలో ఒక వర్గం తమను తాము మేధావులుగా, సంస్కృతీ రక్షకులుగా, నైతికతకు ఏకైక ప్రతినిధులుగా ప్రకటించుకోవడం; దానికి రాజ్యం 'పద్మశ్రీ'లాంటి బిరుదులతో చట్టబద్ధతను ఆపాదించడం బహుశా భారత దేశంలో కొత్తేమీ కాదు.కానీ ఆధ్యాత్మిక ప్రవచనాల మాటున, దశాబ్దాలుగా గూడుకట్టుకుని ఉన్న అగ్రవర్ణ, ఆధిపత్య అహంకారం ఎంత అసహ్యంగా, ఎంత క్రూరంగా బయటపడుతుందో చెప్పడానికి గరికపాటి నరసింహారావు ముంబై తెలుగు సమితి వేదికగా చేసిన వ్యాఖ్యలు ఒక నికార్సయిన ఉదాహరణ.ఇది కేవలం ఒక వ్యక్తి చేసిన 'పొరపాటు' వ్యాఖ్య కాదు; దయలేని, మానవత్వపు ఛాయలు లేని ఒక నిర్దిష్టమైన సామాజిక-ఆర్థిక వర్గపు అచేతన నుంచి వెలువడిన యథార్థ స్వరూపం.ఆకలి పేగులకు అక్షరాలు ఎలా అబ్బుతాయి?గరికపాటి విసుర్లు ప్రధానంగా ప్రభుత్వ బడులలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, ఉచిత యూనిఫాంలు, పుస్తకాల మీద దాడి చేశాయి.చదువు మధ్యాహ్నమైపోయింది' (మిధ్యాహ్నమైపోయింది) అని ఆయన చేసిన శబ్దాలంకారపు విన్యాసం వెనుక ఎంతటిఅమానవీయమైన క్రూరత్వం దాగి ఉందో పరిశీలించినట్లయితే, మనకుఆశ్చర్యంకలిగించకమానదు.అసలు ప్రభుత్వ బడులకు వెళ్లేది ఎవరు? మధ్యాహ్న భోజన పథకం కోసం, ఆ కాస్త ఉడికిన అన్నం, పప్పు, గుడ్డు కోసం పలకలు పట్టుకుని ఎదురుచూసే ఆ పిల్లలు ఏ సామాజిక వర్గాలకు చెందినవారు? భూమి, సంపద, ఉత్పత్తి సాధనాలు, అక్షరం-ఇలా సమస్తం తరతరాలుగానిరాకరించబడిన దళిత, బహుజన, ఆదివాసీ, నిరుపేద బిడ్డలు. ఆకలితో మాడిపోతున్న పేగులతో అక్షరాలు తలకెక్కవన్న కనీస ఇంగితజ్ఞానం కూడా ఈ 'అవధాని' గారికి లేకపోవడం కేవలం అజ్ఞానం కాదు. అది, ఆధిపత్య వర్గాలకు సహజంగా అబ్బే ఒక సామాజిక రోగం.ఆహార రాజకీయాల దురహంకారంపిల్లలకు పెట్టే కోడిగుడ్డును 'గాడిద గుడ్డు' అని ఆయన తీవ్రమైన ఏవగింపుతో ఎద్దేవా చేయడం వెనుక ఉన్నది కేవలం భాషా దారిద్ర్యంమాత్రమే కాదు.అదొక నిర్దిష్టమైన బ్రాహ్మణీయ ఆహార రాజకీయాల దురహంకారం.తమకు అలవాటు లేని, తాము చారిత్రకంగా "నీచమైనదిగా" పరిగణించే ఒక ప్రొటీన్ ఆహారాన్ని, తరతరాలుగా పోషకాహార లోపంతో చనిపోతున్న పేద పిల్లలు తింటున్నారన్న అక్కసు అది."బడులు కోడిగుడ్ల కోసమా?" అని ఆయన ప్రశ్నించారు. అవును, ఆకలి తీరని పసివాడికి బడి ఉద్దేశం ముందు ఆకలి తీర్చడమే.ఒక పక్క తమ వర్గపు పిల్లలు ఖరీదైన కార్పొరేట్ స్కూళ్లలో ఏసీ గదుల్లో చదువుకుంటుంటే, మరోపక్క పూట గడవని కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం అందించే ఒక పది రూపాయల కోడిగుడ్డు వీరికి 'దేశం నాశనమైపోతున్న' సంకేతంగా కనిపించడం విశేషం.

### వికృతమైన పోలికలు - పితృస్వామ్య మనస్తత్వం

ఇక ఆయన వాడిన పోలిక-అన్ని ఉచితంగా ఇస్తే పిల్లలు "శోభనం గదిలో పెళ్లికొడుకులా మంచమెక్కి కూర్చుంటారు" అన్న మాటఅత్యంత జుగుప్సాకరమైనది.రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కును అమలు చేయడంలో భాగంగా ప్రభుత్వాలు కల్పిస్తున్న కనీస వసతులను ఆయన 'శోభనం గది' విలాసాలతో పోల్చడం ఆయనలోని పితృస్వామ్య, వికృత మనస్తత్వానికి అద్దం పడుతోంది.ఇక్కడ మనం ఇంకో వాదనను కూడా నిశితంగా గమనించాలి. తరతరాలుగా వందలాది ఎకరాల భూములను, వ్యాపారాలను, ఆస్తులను ఎటువంటి "అర్హత"(మెరిట్) లేదా శ్రమతో సంబంధం లేకుండా కేవలం ఒక కుటుంబంలో పుట్టిన ఏకైక కారణంతో వారసత్వంగా అనుభవిస్తున్నప్పుడు వీరికి రాని సిగ్గు, తరతరాలుగా ఆస్తికి, అక్షరానికి దూరమైన వర్గాల పిల్లలకు ప్రభుత్వ ఖర్చుతో బట్టలు, పుస్తకాలు ఇస్తే ఎందుకు వస్తుంది?తండ్రి సంపాదించిన ఆస్తిని ఎలాంటి శ్రమ లేకుండా అనుభవించేవాడు మంచమెక్కి కూర్చున్న పెళ్లికొడుకులా వీరికి కనిపించడు.కానీ, ఆకలితో అల్లాడే పసివాడికి ప్రభుత్వం ఒక పూట కూడు పెడితే మాత్రం, ఆ పసివాడు వీరికి శ్రమ చేయని విలాస పురుషుడిలా కనిపిస్తాడు.ఇది వికృతం మాత్రమే కాదు, నైతికంగా అత్యంత పతనమైన ఒక సామాజిక రుగ్మత.ఉచితంఅని పిలిచే నైతిక అర్హత ఎక్కడిది?ముందుగా మనం ఈ ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రవచనకారుల ఆర్థిక మూలాలను ప్రశ్నించాలి. వేదికలెక్కి నీతులు చెప్పడానికి వీరు తీసుకునే పారితోషికాలు లక్షల్లో ఉంటాయి.ప్రభుత్వం కల్పించే సబ్సిడీలు, పన్ను మినహాయింపులు, అధికారిక సత్కారాలు-ఇవన్నీ అనుభవిస్తూ ఏ పూటకానాటి శ్రమతో బతికే పేదవాడి పిల్లల కంచంలో పడే పది రూపాయల కోడిగుడ్డు మీద వీరికి ఎందుకంత కన్నుకుట్టు?సమాజంలో సకల భోగాలను 'సంస్కృతి' పేరుతో ఉచితంగా అనుభవించే ఈ వర్గానికి, శ్రమజీవుల పిల్లలకు అందే కనీస హక్కును 'ఉచితం' అని పిలిచే నైతిక అర్హత ఎక్కడిది?ఈ వ్యాఖ్యలు శూన్యం నుంచి రాలేదు. వ్యవసాయాన్ని ఉద్దేశపూర్వకంగా సంక్షోభంలోకి నెట్టి, గ్రామాల్లో బతుకుదెరువును నాశనం చేసి, మనుషులను నగరాల శివార్లలో దినసరి కూలీలుగా విసిరేసిన వ్యవస్థ ఇది. అలా నిరాశ్రయులైన తల్లిదండ్రులు పనికెళ్తే, ఆ పిల్లవాడికి కనీస పోషకాహారం ఇచ్చే బాధ్యతను ఈ 'మేధావులు' దానధర్మాల కింద లెక్కగడుతున్నారు.అసలు ఈ ప్రభుత్వ ఖజానా నిండుతున్నది ఎవరి చెమటతో? పరోక్ష పన్నుల రూపంలో అహర్నిశలు ఈ దేశపు సంపదను సృష్టిస్తున్నది ఆ బడుల్లో చదువుకుంటున్న పిల్లల తల్లులు, తండ్రులు - ఆ కూలీలు, రైతులు, శ్రమజీవులే కదా! తాము సృష్టించిన సంపదలో కనీసం ఒక చిన్న వంతు, తమ పిల్లల కడుపు నింపడానికి తిరిగి వస్తుంటే, దాన్ని 'భిక్ష' అని ముద్రవేసే వీరికి ఆర్థిక శాస్త్రపు ఓనమాలు కూడా తెలియవనుకోవాలాలక్షల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను ఎగవేసిన బడా పెట్టుబడిదారుల అప్పులను 'రైట్ ఆఫ్' చేసినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థకు లేని ప్రమాదం, పేదపిల్లల గుడ్డు మీద పది రూపాయలు పెడితే వస్తుందని భయపెట్టడం బూర్జువా వర్గాల పచ్చి అవకాశవాదం.చప్పట్ల రూపంలో సామూహిక శాడిజంఇక్కడ గరికపాటి వ్యాఖ్యల కంటే తీవ్రంగా కలచివేసే అంశం మరొకటి ఉంది- ఆ ముంబై సభలో ఆయన ఆ మాటలు అంటున్నప్పుడు కింద కూర్చున్న ప్రేక్షకులు చప్పట్లు కొట్టడం. వారెవరు? నగరాలకు వలస వెళ్లి, తమ పిల్లలను లక్షలు వెచ్చించి అంతర్జాతీయ పాఠశాలల్లో చదివించుకునే ఎగువ మధ్యతరగతి వ్యక్తులు.తమ మూలాల్లో ఉన్న పల్లెల్లో పిల్లలు చదువుకు దూరమైపోయినా పర్వాలేదు అన్న ఒక సామూహిక శాడిజాన్ని ఆ చప్పట్లు సూచిస్తున్నాయి.సొంతంగా భోజనం తెచ్చుకోవాలి, బట్టలు కొనుక్కోవాలి. లేదంటే బడి మానేయమనండి" అని ఒక పద్మశ్రీ అవార్డు గ్రహీత బహిరంగంగా అనగలిగాడంటే, అదొక సామాజిక బహిష్కరణాస్త్రం. ఇక్కడ వీరి అసలు స్వరూపం పూర్తిగా బయటపడింది. ఇది ముమ్మాటికీ నయా ఉదారవాద ప్రైవేటీకరణ యుగానికి అనుగుణంగా ఆధునిక రూపుదిద్దుకున్న ద్రోణాచార్య-ఏకలవ్య నమూనా. ఆధ్యాత్మిక ప్రవచనాల ముసుగులో చేస్తున్న వర్గ ఆధిపత్యపు నగ్న ప్రదర్శన ఇది.ఆధునిక పదజాలంతో పాతకాలపు బహిష్కరణమహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే మొదలుకొని, అంబేడ్కర్ దాకా- దళిత, బహుజన బిడ్డలు బడి గడప తొక్కడానికి ఎన్ని దశాబ్దాల రక్తపాతం జరిగింది? ఈరోజు పలకా బలపం పట్టుకుని ఆ వర్గాల పిల్లలు బడుల్లోకి వస్తుంటే పాత ఆధిపత్య వర్గాలకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. "బడి మానేయమనండి" అంటే, "మీకు స్తోమత లేకపోతే మళ్లీ వెళ్లి పశువులు కాసుకోండి, మా పొలాల్లో కూలీలుగా పనులు చేయండి"అనే కదా దాని అసలు అర్థం! ఆధునిక పదజాలంతో పాతకాలపు బహిష్కరణను వీరు సమర్థిస్తున్నారు.విద్యా వ్యవస్థలో లోపాలున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేమి ఉంది, ఉపాధ్యాయులపై బోధనేతర భారాలు మోపుతున్నారన్నది అక్షర సత్యం.ఈ వ్యవస్థాగత లోపాలను విమర్శించడానికి అంతులేని ప్రజాస్వామిక ఆవరణ ఉంది. కానీ గరికపాటి విమర్శ ప్రభుత్వ వైఫల్యాల మీద కాదు, పేద పిల్లల ఉనికి మీద. వాళ్ల ఆకలి మీద.నిలదీయకపోతే మిగిలేది చీకటేరాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అపహాస్యం చేస్తూ, అత్యంత బలహీన వర్గాల పిల్లల ఆకలిని ఎగతాళి చేస్తున్న ఇలాంటి వ్యక్తులను కేవలం ఖండించి వదిలేస్తే లాభం లేదు.బడికి వచ్చే పేద పిల్లలను తూలనాడటం వెనుక ఉన్నది హాస్యం కాదు, అదొక పచ్చి ఫాసిస్ట్ ఆలోచనా ధోరణి.నిజానికి ఇక్కడ అసలైన 'గాడిద గుడ్డు' ఎవరంటే సమాజపు కింది పొరల్లోని మనుషుల బాధను, ఆకలిని, వారి చారిత్రక అణచివేతను ఏమాత్రం అర్థం చేసుకోకుండా, మైకులు దొరికాయి కదా అని వేదికలెక్కి నీతులు వల్లించే ఇటువంటి ఆధిపత్య వర్గాల మేధావితనం. ఎక్కడికక్కడ ఈ దుర్మార్గమైన ఆలోచనా విధానాన్ని నిర్మొహమాటంగా నిలదీయాలి.లేకపోతే, భవిష్యత్తులో బడి మానేయాల్సింది పేద పిల్లలు కాదు,ఈ దేశంలో మిగిలి ఉన్న ఆ కాస్త ప్రజాస్వామ్యమేఅవుతుంది.

(భైరం ప్రసాదరావు ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ నేలకొండపల్లి)

# ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

## గృహప్రవేశాలుచేసుకునేలానిబంధనలు సడలించిన ప్రభుత్వం



**నేలకొండపల్లి మార్చ్ 30 మీడియా టుడే**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను తొలగిస్తూ నిబంధనలను సడలించింది. ఇల్లు వంద శాతం పూర్తి కాకపోయినా.. నివాసయోగ్యంగా ఉంటే చాలు తుది విడత బిల్లులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ.గౌతమ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.గతంలో అమలులో ఉన్న రూల్స్ ప్రకారం.. ఇంటి ఫ్లోరింగ్, లోపలి ప్లాస్టరింగ్, పూర్తిస్థాయి ఎలక్ట్రికల్ వైరింగ్ వంటి ఫినిషింగ్ పనులు పూర్తయితేనే కంప్లీషన్ స్టేజ్ ఫొటోలను లబ్ధిదారులు అప్‌లోడ్ చేసే వీలుండేది. ఆ తర్వాతే ప్రభుత్వం బిల్లులు రిలీజ్ చేసేది. అయితే, నిరుపేద లబ్ధిదారులు ఆర్థిక స్తోమత లేని కారణంగా ఈ చిన్న చిన్న పనులను సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారని, ఫలితంగా తుది విడత బిల్లులు నిలిచిపోతున్నాయని సర్కారు గుర్తించింది. వారు త్వరగా గృహప్రవేశం చేసుకునేలా నిబంధనలను సరళతరం చేసింది.సవరించిన నిబంధనలు ఇవే.ఫ్లోరింగ్ అవసరం లేదు ఇంటిబి లోపల ఫ్లోరింగ్(నేల) పని పూర్తికాకపోయినా బిల్లులుబి ఆపకూడదు. లబ్ధిదారులు తమ ఆర్థిక స్తోమతను బట్టి తర్వాత దీన్నిపూర్తిచేసుకోవచ్చు.ప్లాస్టరింగ్ ఇంటి వెలుపలి ప్లాస్టరింగ్ పూర్తయితే చాలు. లోపలి వైపు ప్లాస్టరింగ్ లేకున్నా తుది విడత బిల్లుమంజూరుచేస్తారు.తలుపులు,కిటికీలు లోపలి గదులకు తలుపులు లేకపోయినా పర్వాలేదు. కేవలం ఇంటి ప్రధాన ద్వారం(ఎక్స్‌టర్నల్ డోర్) ఉంటే సరిపోతుంది.పెయింటింగ్: బయటి వైపు వైట్ వాష్పెయింటింగ్ ఉంటే చాలు. రెండో కోట్ పెయింటింగ్ నిబంధననుతొలగించారు.వైరింగ్, ప్లంబింగ్ పూర్తిస్థాయి వైరింగ్ లేకపోయినా, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ ఉన్నా సరిపోతుంది.టాయిలెట్, ఫ్యాన్ బిగించడం వంటి ప్లంబింగ్ పనులు తప్పనిసరి కాదు.

### అమలుకు కలెక్టర్లకు ఆదేశాలు

రూల్స్ లో చేసిన మార్పులకు అనుగుణంగాకొత్తమార్గదర్శకాలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లను హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ.గౌతమ్ ఆదేశాలు జారీ చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది కేవలం ఇంటి నిర్మాణ పటిష్టత(స్ట్రక్చరల్ కంప్లీషన్)పై దృష్టి పెట్టాలని, చిన్న చిన్న హంగుల కోసం బిల్లులు ఆపవద్దని సూచించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా తుది దశలో ఉన్న వేలాది ఇండ్లకు సంబంధించిన బిల్లుల చెల్లింపునకు మార్గం సుగమమైంది. దీంతో ప్రస్తుతం వెసులుబాటు లేని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఊరట కలుగుతుంది.

## రామాపురంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం



**మీడియా టుడే న్యూస్ ప్రతినిధి శేఖర్ రెడ్డి మార్చి 30**

మండలం లోని రామాపురం గ్రామం లోని ఎస్సి కాలనీ లో గ్రామ సర్పంచ్ వెంకటరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం లో ఎస్ఐ అజయ్ కుమార్..మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ హక్కును స్వేచ్ఛ గా వినియోగించు కోవాలని సూచించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.చట్టాన్ని, హక్కులను దుర్వినియోగం చేయొద్దు అని కోరారు. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం సాగించాలి

**ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని ఇన్స్పెక్టర్ బాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నిర్వహిస్తున్న మూడోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో ఎన్టీఆర్ సర్కిల్ లో వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. అతివేగం.. మద్యం మత్తు.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. పోలీస్ శాఖ జిల్లాలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి తమవంతు భాద్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు.

## నేడు చౌదరిగుడలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధిమర్చి 30**

శంషాబాద్ మండలంలోని చౌదరిగూడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సిసి రోడ్డు సిసి కెమెరాలను శంకుస్థాపన చేయనున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొననున్నారు

## డాక్టర్ దివ్య అధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరం

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్**



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మార్30**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా సోమవారం రోజున నర్కుడ గ్రామ పంచాయతీ సమీపంలో ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్య నిపుణులతో గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇట్టి వైద్య శిబిరంలో అన్ని రకాల రక్తా పరీక్షలతో పాటు పీడియాట్రిక్ ఆర్థోపెడిక్స్ నేత్ర వైద్యం డెంటల్ వేదం వివిధ రకాల కు ప్రత్యేక నిపుణులు డాక్టర్లతో చికిత్స అందించారు ఈ కార్యక్రమానికి 352 మంది హాజరై ఆరోగ్య సమస్యలను డాక్టర్లకు అందించారని డాక్టర్ దివ్య అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్ యాదవ్ తో పాటు గ్రామ సభ్యులు వార్డు నెంబర్లు పాల్గొన్నారు

# అమ్మవారి పాటకు అదిరిపోయే స్టెప్పులు ఢిల్లీని మురిపించిన మన డాన్సర్

**సన్మానించిన సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్**




**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 30)**

టాలెంట్ ఉంటే సరిహద్దుల్లేవని చాటిన డాన్సర్ కాశీసాధించాలనే సంకల్పం ఉంటే పరిస్థితులు అడ్డుకాలేవని గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి నాగరాజు (డాన్సర్ కాశీ) తన ప్రతిభతో నిరూపించాడు. సాధారణ కుటుంబంలో పుట్టి పెరిగిన అతను, కష్టాలను అధిగమిస్తూ ఉద్యోగం సాధించడమే కాకుండా, తనకు ఇష్టమైన డాన్స్ రంగంలోనూ ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు.ప్రస్తుతం సర్వారం గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు, చిన్నప్పటి నుంచే నృత్యంపై ఉన్న ఆసక్తిని నిరంతరం పెంచుకుంటూ వచ్చాడు. ఉద్యోగ బాధ్యతల మధ్యలోనూ తన అభిరుచిని విడిచిపెట్టకుండా సాధన కొనసాగించి జాతీయస్థాయికి చేరుకున్నాడు.ఈ నెల 20న దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్--2026లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న ఆయన, గ్రూప్ డాన్స్ విభాగంలో ప్రతిభ కనబరిచి జట్టుకు తృతీయ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. గల్లీ స్థాయి నుంచి జాతీయ వేదిక వరకు ఎదిగి గరిడేపల్లి పేరును దేశవ్యాప్తంగా వినిపించాడు.నాగరాజు విజయంపై గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, అతనిని అభినందనలతో ముంచెత్తారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ, యువతకు ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చింతకాయల వినోద నాగేశ్వరావు ఉప సర్పంచ్, కందుల పద్మ నాగిరెడ్డి , వార్డ్ మెంబర్స్ మీసాల వాణి,బరిగెల మట్టపల్లి, దొంతగాని తిరపయ్య, పగిడి కళావతి, పెండెం సైదులు, షేక్ సిద్దా సాహెబ్, బత్తుల నాగరాజు, నామవరపు సునీత, ఉదయగిరి శ్రీను, మరియు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా గట్ల నరసింహారావు విజయం

**కోదాడ మార్చి 30 (మీడియా టుడే)-:**

కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో గట్ల నరసింహారావు ఘన విజయం సాధించారు. సోమవారం జరిగిన పోలింగ్‌లో మొత్తం 105 ఓట్లు పోలవ్వగా, నరసింహారావుకు 63 ఓట్లు ఆయన ప్రత్యర్థి ఉయ్యాల నరసయ్యకు 41 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లకుండా పోగా, 22 ఓట్ల మెజారిటీతో నరసింహారావు విజేతగా నిలిచినట్లు ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ అధికారి రామకృష్ణారావులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడికి పలువురు న్యాయవాదులు శు భాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శరత్ బాబు, సిలివేరు వెంకటేశ్వర్లు, నవీన్, శ్రీధర్, రహీం, ధనలక్ష్మి, దుర్గా, హేమలత, రంజాన్ పాష,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌ను హరీష్ రావులను అడ్డుకునేందుకు పెద్ద ఎత్తున పోలీసుల బందోబస్తు



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి మార్చ్ 30**

శంషాబాద్ జోన్ పరిధిలో కొత్వాల్ గూడలో రాఘవా కన్స్ట్రక్షన్ వద్దకు సోమవారం రోజు టిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రులు, కేటీఆర్ హరీష్ రావులు వస్తున్నారని తెలిపి వారిని అడ్డుకోవడానికి ఆర్ జి ఐ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్ నేతృతంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ మేరకు శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్ ప్రక్కన సర్వీస్ రోడ్డులో క్రషర్ మిషన్ల దగ్గరికి వెళ్లే మార్గంలో భార్గవ్తో అడ్డుపెట్టి మూసివేశారు. శాతం రాయి నుంచే వెళ్లే రహదారిలో కూడా బాగేట్ల సహాయంతో రోడ్డును మూసివేశారు ఈ నేపథ్యంలో శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్ వుడా కాలనీ ఎయిర్పోర్ట్ రోడ్ కాలనీ వద్ద ఉధృత నెలకొంది. కోకాపేటలోని ప్రెస్ మీట్ అనంతరం కేటీఆర్ మరియు హరీష్ రావులు గవర్నర్ కలవడానికి వెళ్లినట్టు సమాచారం. అనంతరం ఉధృత తగ్గిందని స్థానికులు అన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వేమూరి సతీష్ రామాపురం సర్పంచ్**

**చిలుకూరు మీడియా టుడే మార్చ్ 30**

చిలుకూరు మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ నగర్ కాలనీకి చెందిన కందుకూరీ గురవయ్య గత ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినాడు . అతని భార్య కూడా చనిపోవడంతో, వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు వాళ్లది నిరుపేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న వేమూరి సతీష్ రామాపురం సర్పంచ్ వారి కుటుం బానికి ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు 2500, రూపాయలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మరియు నూకపంగు మణికంఠ, మల్లెపంగు చిరంజీవి, కందుకూరి వెంకటేశ్వర్లు కందుకూరి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

**-లంబాడిపల్లెలో ఇందిరమ్మ ఇంటిని సందర్శించిన ఎంపిడిఓ విజయ్ కుమార్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 30 :**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడి పల్లె గ్రామంలో అర్హులైన పేదలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎంపీడీవో విజయ్ కుమార్ లబ్ధిదారులకు తెలిపారు.సోమవారం లంబాడిపల్లె గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు చామంతుల లచ్చవ్వ ఇంటిని వారు పరిశీలించి అభినందించారు. లంబాడిపల్లె గ్రామానికి 8ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ఇందిరమ్మ ఇళ్లతో పాటు మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని స్పష్టం చేశారు.ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నమని,ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులను సంప్రదించాలని ఎంపీడీవో కోరారు.రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని ఎవరు అధర్యపడవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పింగిలి సంపత్ రెడ్డి,మంద కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతలూరులో పశు వైద్య శిబిరం



రాయికల్-మీడియా టుడే-మార్చి 30: రాయికల్ మండలం చింతలూరు గ్రామంలో మండల పశు సంవర్ధకశాఖ...ప్రాథమిక పశు వైద్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఇందులో 201పశువులకు ఉచితంగా టీకాలు వేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ వనిత రమేష్ నాయక్, ఉపసర్పంచ్ అల్లపు నర్సయ్య, పశు వైద్య సిబ్బంది మహమ్మద్ ఆజం ఖాన్, ఎల్ఎస్ఏ గంగాచారి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గంగారాం, సెక్రెటరీ వినోద్, రైతులు అల్లాల వెంకటి, అనుపురం రవీందర్, అల్లాల అంజిత్, రమణయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి దారి చూపండి



రాయికల్-మీడియా టుడే-మార్చి 30: రాయికల్ మండలం మైతాపూర్ గిరి పర్వతం(గన్నే గుట్ట)పైన ఉన్న కనకదుర్గాదేవి ఆలయానికి దారి చూపాలని నాయకులు సోమ వారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శతాబ్ద కాలం నుండి నేటివరకు ప్రభుత్వ నక్ష ప్రకారం ఆలయానికి రహదారి ఉంది. ఇట్టి ఆలయానికి రాజ్యసభ సభ్యులు దినకోండ దామోదరరావు పదిహేను లక్షల రూపాయలు నిధులు సిసి రోడ్డు కొరకు మంజూరు చేయగా...సిసి రోడ్డు పనులు నడుస్తున్న సమయంలో పక్కనే ఉన్న భూమి పట్టాదారులు ఆలయానికి దారి లేదని సిసి పనులను ఆపివేశారు. ఈ విషయంపై తహసిల్దార్ కార్యాలయంలో పలుమార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని...ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాడని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు అనుమల్ల రామ, బుస గంగామల్లయ్య, భూపల్లి పరమేశ్వరు, తోగీటి నవీన్ కుమార్, నాయకులు అనుమల్ల సత్యనారాయణ, మ్యాదరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



చొప్పదండి-మీడియా టుడే-మార్చి 30: చొప్పదండి పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో సోమవారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బ్రహ్మానంద రెడ్డి విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన ప్రగతిని వివరించారు. తదుపరి ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, అవార్డ్స్ తో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతర్గత ఆటల పోటీలలో ఓవరాల్ విజేత అరవలి సీనియర్ హౌస్ కు ఛాంపియన్షిప్ అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథి ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు ఇంటిదగ్గర తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, నరోత్తమ రెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించడం వివక్ష చూపడం చట్టరీత్యా నేరం

**-పౌర హక్కుల దినోత్సవం లో సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి..**

**-కులాంతర వివాహం చేసుకున్న గడ్డం మహేందర్ దంపతులకు 25కిలోల రైస్ బ్యాగ్ ను అందజేసిన సర్పంచ్.**



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 30 : పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, గ్రామంలోని ప్రజలంతా కలిసి మెలిసి జీవించాలని సర్పంచ్ కా టం సంపత్ రెడ్డి తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దళిత కాలనీలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సమావేశానికి సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్ ఐ తారా దేవితోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని మాట్లాడారు.దళితులను కులం పేరుతో దూషించడం,వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని,అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని,ఎస్సీ,ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలున్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని చెప్పారు.పౌర హక్కులకు భంగం కలిగించడం నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులలో జోక్యం చేసుకోవద్దన్నారు.ప్రతి నెల చివరి రోజున గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి,ఎస్సీ, ఎస్టీలపై అంటరానితనం,కుల వివక్షత, అత్యాచారాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.కాలనీలో తాగునీరు.రహదారులు,విద్యుత్ సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. కులాంతర వివాహం చేసుకున్న గడ్డం మహేందర్ దంపతులకు సర్పంచ్ సంపత్ రెడ్డి 25కిలోల రైస్ బ్యాగ్ ను అందజేసి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్, వార్డు సభ్యులు మంద లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మంద కిష్టయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి,జిపిఓ గడ్డం అంజయ్య,ఉపాధ్యాయులు ముద్రకోల మురళి,హాస్టల్ వార్డెన్ మధుసూదన్ రెడ్డి,రెడ్డి సంఘం అధ్యక్షుడు పింగిలి సంపత్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు బొట్ల కొమురయ్య, మంద మల్లయ్య, మంద మొగిలయ్య, బొట్ల ముండయ్య,జిల్లెల్ల పోచయ్య, విట్టలయ్య,బొట్ల సంపత్,బొట్ల రమేష్,గడ్డం శంకరయ్య,బొట్ల శ్రీకాంత్,జిల్లెల సంపత్,అంబేద్కర్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఆనందిత ఫౌండేషన్ సేవలకు గుర్తింపుగా

## సనాతన 2026 అవార్డు అందుకున్న జేసీ లక్ష్మణ్ వాడేకర్




నిర్మల్/మీడియా టుడే/మార్చ్ 30: సామాజిక సేవ అంటే కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ఒక వ్యక్తి జీవితంలో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన సేవ అని నమ్మి, వేలాది మంది యువతకు దిశానిర్దేశం చేస్తున్న నిర్మల్ జిల్లా ముద్దుబిడ్డ, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మరియు లైఫ్ కోచ్ జేసీ లక్ష్మణ్ వాడేకర్ ని ప్రతిష్టాత్మకమైన 'సనాతన 2026' అవార్డు వరించింది. హైదరాబాద్ వేదికగా జరిగిన ఘనమైన కార్యక్రమంలో ఆయన ఈ గౌరవాన్ని అందుకోవడం ద్వారా నిర్మల్ జిల్లా ఖ్యాతిని మరోసారి రాష్ట్ర స్థాయిలో చాటిచెప్పారు.

**ఘనంగా పురస్కార ప్రదానోత్సవం**

హైదరాబాద్ నగరం లో నారాయణగూడలో ఉన్న చారిత్రాత్మక కేశవ మెమోరియల్ కాలేజీ ప్రాంగణంలో రిఫ్లెక్షన్ భారత్ సనాతన కాన్క్లేవ్ 2026 కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేదికపై ప్రముఖ మేధావి మరియు విశిష్ట వ్యక్తి అమోఘ్ దేశ్‌పాతి చేతుల మీదుగా జేసీ లక్ష్మణ్ వాడేకర్ ఈ అవార్డును అందుకున్నారు. వివిధ రంగాలకు చెందిన విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు మరియు ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ పురస్కార ప్రదానం, ఆయన నిరంతర శ్రమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నారు.

**కష్టాల కడలి నుంచి విజయ తీరాలకు..**

లక్ష్మణ్ వాడేకర్ జీవిత ప్రయాణం ప్రతి ఒక్కరికీ ఒక పాఠం. ఒక సాధారణ పేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయినా, తల్లి పడుతున్న కష్టాన్ని కళ్లారా చూసిన లక్ష్మణ్ గారు, కుంగిపోకుండా చదువే తన ఆయుధంగా మలుచుకున్నారు.

**తొలి అడుగులు:**

ప్రభుత్వ పాఠశాలలో వాలంటీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, అట్టడుగు స్థాయి నుంచి విద్యా వ్యవస్థను అర్థం చేసుకున్నారు.

**వృత్తిగత ప్రయాణం:**

అనంతరం ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, విద్యార్థుల మానసిక స్థితిని, వారు ఎదుర్కొనే సవాళ్లను లోతుగా గమనించారు. ఇదే అనుభవం భవిష్యత్తులో ఆయనను గొప్ప 'లైఫ్ కోచ్'గా మార్చింది.

**ఆనందిత ఫౌండేషన్: ఆశయాల వారధి**

కరోనా విపత్తు కాలంలో సమాజం అనుభవించిన వేదనను చూసి చలించిన లక్ష్మణ్ , కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపాలని నిర్ణయించుకున్నారు. ఆ సంకల్పంతోనే 'ఆనందిత ఫౌండేషన్' ఆవిర్భవించింది. ఈ సంస్థ ద్వారా ఆయన అద్భుతమైన విజయాలను సాధించారు:

విద్యార్థుల సాధికారత: ఇప్పటివరకు వెయ్యి కు పైగా పాఠశాలలను సందర్శించి, లక్ష మందికి పైగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.

**నైపుణ్యాభివృద్ధి:**

గ్రామీణ యువతకు కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ క్వాలిటీస్ మరియు కెరీర్ గైడెన్స్ పై ఉచిత శిక్షణనిస్తున్నారు.

**సామాజిక బాధ్యత:**

నిరంతర రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రాణదాతగా నిలుస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు.

**టీచర్ ట్రైనింగ్:**

ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణనిస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తున్నారు.

**కృతజ్ఞతా పూర్వక ప్రసంగం**

అవార్డు స్వీకరించిన అనంతరం లక్ష్మణ్ వాడేకర్ మాట్లాడారు. "ఈ అవార్డు నాకు మాత్రమే కాదు, నన్ను నమ్మి నా వెంట నడిచిన నా కుటుంబ సభ్యులకు, స్నేహితులకు మరియు ఆనందిత ఫౌండేషన్ సభ్యులందరికీ అంకితం. ముఖ్యంగా నా గురువు, ప్రముఖ వక్త గంప నాగేశ్వర్ రావు మార్గదర్శకత్వం లేకపోతే నేను ఈ స్థాయిలో ఉండేవాడిని కాదు" అని వినమ్రంగా తెలిపారు.

**పెరుగుతున్న బాధ్యత**

ఈ గౌరవం తనపై బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో నిర్మల్ జిల్లాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన ప్రతినబూనారు. లక్ష్మణ్ వాడేకర్ ఈ విజయంపై జిల్లా ప్రజలు, విద్యార్థి లోకం మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేసినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు

**-సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి.**



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 30 : కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఒగులాపూర్ గ్రామంలో ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన ఆరు లక్షల రూపాయల విలువ చేసే సీసీ రోడ్ల నిర్మాణం విజయవంతంగా పూర్తి అయినట్లు ఆ గ్రామ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈజిఎస్ నుండి 6లక్షల రూపాయలు మంజూరు చేశారని,నిధులు మంజూరు చేసిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డిలు గ్రామం తరఫున ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణం సైతం యుద్ధ ప్రాతిపదికన జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా సమైక్య భవనం నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలందరికీ సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఒగ్లాపూర్ గ్రామానికి రోడ్డు నిర్మాణం తో పాటు,ఓపెన్ జిమ్ నిర్మాణం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని చెప్పారు. గ్రామంలో చాలాకాలంగా పరిష్కారానికి నోచుకోని పలు సమస్యలను విడుదలవారీగా పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు వివరించారు.

## హేట్ స్పీచ్ బిల్లు వాక్ స్వాతంత్రానికి వ్యతిరేకం-మాజీ ఎమ్మెల్యే బొల్లం



కోదాడ, మార్చి 30 (మీడియా టుడే)-: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హేట్ స్పీచ్ క్రైమ్ ప్రివెన్షన్ బిల్లు వాక్ స్వాతంత్రానికి వ్యతిరేకమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.. సోమవారం కోదాడలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల, ప్రజలగొంతు నొక్కేందుకే ఈ బిల్లు ప్రవేశపెడుతుందని విమర్శించారు.. సదరు బిల్లులో స్పష్టత లేదని ప్రజల భావ ప్రకటన స్వతంత్రాన్ని హరించేందుకు కుట్ర పన్నుతుందన్నారు... ప్రభుత్వ అవినీతిని, వైఫల్యాలను ఎండగట్టిన క్రమంలో హేట్ స్పీచ్ గా చిత్రీకరించే ప్రమాదం ఉందన్నారు.. ఇప్పటికే విద్వేషాలను అరికట్టేందుకు కేంద్ర చట్టాలు ఉన్నాయని, మరిన్ని కఠిన తరమైన అంశాలతో రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని తేవడం ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే అన్నారు.. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను విమర్శించడం సహజమని ఈ బిల్లులోని నిబంధనలు విమర్శ విద్వేషం మధ్య ఉన్న గీతను చెరిపేస్తున్నాయన్నారు.. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బిల్లును వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు

### రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో విజేతగా నిలిచిన

## దబీర్‌పేట విద్యార్థిని సాయిప్రియకు ఘన సన్మానం

**- గైడ్ టీచర్‌కు ప్రత్యేక అభినందనలు**



వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 30,మీడియా టుడే. ఖానాపూర్ మండలం,రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ తెలంగాణ ఆధ్వర్యంలో "భాషాసేవే మా లక్ష్యం – ఆత్మభిమానమే మా ధ్యేయం" అనే నినాదంతో నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని దబీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దారం సాయిప్రియ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రోత్సాహక బహుమతి అందుకుంది.ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న సాయిప్రియ ఈ ప్రతిష్టాత్మక పోటీలో విజయం సాధించడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థినిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని సాయిప్రియను అభినందించారు. అలాగే ఆమెకు మార్గదర్శకత్వం వహించిన గైడ్ టీచర్‌ను కూడా శాలువాతో సత్కరించి, నగదు బహుమతి అందజేశారు .విద్యార్థులు భాషపై పట్టు పెంపొందించుకుని, సాహిత్యపరంగా ముందుకు రావడానికి ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. సాయిప్రియ సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.పాఠశాల ప్రతిష్టను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లిన సాయిప్రియను గ్రామస్థులు, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వం

**సర్పంచ్ వెంకటమ్మ చంద్రయ్య గౌడ్**



( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 30)

గరిడేపల్లి గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందించిన 440 ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా ఐదు ఇళ్లను ఘనంగా ప్రారంభించారు. ప్రధాని గంగమ్మ, తోకల రాజేశ్వరి, చాగంటి వెంకట నరసమ్మ, చామకూరి రమణ, కుంభం సారమ్మలకు కేటాయించిన ఇళ్లను ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మండల మాజీ జడ్పీటీసీ/ఎంపీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ఫైడిమర్రి రంగనాథ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండ నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెనూ కచ్చితంగా పాటించాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ఎల్లారెడ్డిపేట మండలం దుమాల**

**ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే,మార్చి 30

విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలు, తరగతి గదులు, వసతి గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతుండగా, కలెక్టర్ వారితో మాట్లాడి.. పలు సూచనలు చేశారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

# ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

మానకొండూర్.మార్చి 30 (మీడియా టుడే )



మానకొండూర్ మండలంలోని దేవంపల్లి గ్రామశీలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు కార్యక్రమం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి గ్రామ సర్పంచ్ బండారుపల్లి శ్రీనివాస్ ,ఉపసర్పంచ్ దాడి కార్తీక్ ప్రారంభించడం జరిగింది. మొత్తం పశువులకు 364 పశువైద్య డాక్టర్లు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ అరవింద్ రెడ్డి, డాక్టర్ సుస్మిత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రఫుల్ల,విజయలక్ష్మి, సంధ్య రాణి,మమత, కనకయ్య, కిరణ్, అనిత ,వెంకటయ్య, మరియ ,మల్లయ్య ,కుమార్,అరుణ్ సాగర్ రైతులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**ఎస్సై దామోదర్: కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మిద్దాం**



మర్కుక్ మార్చ్ 30 (మీడియా టుడే)

మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో సర్పంచ్ నారన్న గారి కవిత రామ్మోహన్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు రాజ్యాంగం కల్పించిన హక్కు లు మరియు బాధ్యతల పై అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు ఉన్నటువంటి హక్కును వినియోగించుకుంటూ బాధ్యతను గుర్తించాలన్నారు. చట్టం ముందు అందరూ సమానమే నని కుల వివక్షతను వీడి ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సబితా కరుణాకర్ మరియు వార్డు సభ్యులు బలిపురం వసంత యాదగిరి, కుంట శీను, గ్రామ కార్యదర్శి వికాస్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి గ్రామ పెద్దలు గీసు మల్లేశం గోదా ఆంజనేయులు, చిన్న రాజ్ వెంకటేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ ఇన్ స్పోర్ట్స్ జాతీయ అవార్డు అందుకున్న శ్రీనివాస్

**పంజాబ్‌లోని అమృత్ సర్లో అవార్డు ప్రధానం**




జగిత్యాల మీడియా టుడే - మార్చ్ 30..

పంజాబ్ రాష్ట్రం లోని అమృత్ సర్ లో యూత్ ఒ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ అవార్డు 2025 -26 స్పోర్ట్స్ అచీవ్ మెంట్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం లోని జగిత్యాల జిల్లా కు చెందిన కరాటే మాస్టర్ మర్రిపెల్లి శ్రీనివాస్ నిర్వాహకుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో యూత్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్టం నుండి ఎంపికై ఈ అవార్డు అందుకోవటం చాలా గర్వకారణం అని అన్నారు. జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా శ్రీనివాస్ ను జగిత్యాల డి వై ఎస్ ఓ డాక్టర్ రవి కుమార్,ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహిపాల్, జనార్ధన్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్ రావు,పెటా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పడాల విశ్వప్రసాద్, అశోక్,ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ వసంత్ కుమార్,పీడీ లు కృష్ణ ప్రసాద్, లక్ష్మి రాం నాయక్, సీనియర్ కరాటే మాస్టర్ లు మరిపెల్లి లింగయ్య, ఆనంతుల. కాంతారావు తదితరులు అభినందించారు.

# వెన్నెల నగర్‌లో నీటి కరెంటు సమస్య పరిష్కరించాలి

కొత్తగూడెం : మార్చి 30 (మీడియా టుడే )

కార్పొరేషన్ తొలి సమావేశం కు వెన్నెల నగర్ నీటి కరెంటు సమస్యలతో నూతన కార్పోరేటర్ అందర్నీ స్వాగతం పలకడం జరిగిందని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ అన్నారు నేడు స్థల లబ్ధిదారులతో కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు జలాల్ మాట్లాడుతూ స్థలాలు అప్పగించి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత పాలకవర్గం ఆ ప్రాంత సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెల్లిందని విమర్శించారు గత ఐదేళ్లు కాలయాపన తప్ప కనీస సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపలేదని అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు విజ్ఞప్తులు చేసినప్పటికీ పెడచెవున పెట్టాయని పేర్కొన్నారు గత మూడు నెలల క్రితం మూడు బోర్లు వేసి కరెంటు కలెక్షన్ ఇవ్వకుండా నిరుపయోగంగా వదిలేశారని తెలిపారు. నూతన పాలకవర్గం వెన్నెల నగర్కు ప్రత్యేక నిధులు కేటాయించాలని అవసరమైతే ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధుల కోసం తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం మేయర్ మూడ్ గణేష్ కు సమర్పించి తక్షణమే వెన్నెల నగర్ పర్యటించాలని అక్కడి సమస్యలు ప్రత్యక్షంగా చూడాలని విజ్ఞప్తి చేశారు



మేయర్ మాట్లాడుతూ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నీటి కరెంటు సమస్యకు ఎంత నిధులు అవుతాయో అధికారులకు అడిగి తెలుసుకుంటామని ఎక్కువ మొత్తంలో మున్సిపాలిటీ నుండి కేటాయించలేమని స్థానిక ప్రజాప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు

# మాకు న్యాయం జరిగే వరకు వదిలిపెట్టం

**అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణానికి అధికారుల అండదండలు**

**ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకొని డిప్యూటీ కమిషనర్ - భూ బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన**



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ మార్చ్ 30

కీసర మండల రెవెన్యూ పరిధిలోని కుందన్ పల్లి గ్రామం సర్వే నెం. 68లో 5 ఎకరాల భూమి ఉండేదని అట్టి భూమిని ఓ వ్యక్తి కబ్జా చేసి ఇతరులకు విక్రయించాడని, ఆ భూమి తమదంటూ లేట్ దశరథం భార్య, కూతుర్లు సోమవారం విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అట్టి భూమిలో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారని, అట్టి అక్రమ నిర్మాణాలపై కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంతకి పనులు నిలిపివేయాలని ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకుండా నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అట్టి భూమిపై మేడ్చల్ జిల్లా కోర్టులో దావా కూడా వేశామని, కోర్టు కేసు పెండింగ్‌లో ఉండగా అధికార పార్టీ నాయకులతో అధికారులు కుమ్మక్కయ్యి ఫామ్ హౌస్ నిర్మాణ పనులు యధావిధిగా కొనసాగుతున్నాయని వాపోయారు. ఉన్నతాధికారులు మా సమస్యను పట్టించుకొని పరిష్కారం చేయాలని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్.**





మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పి. నాగుల్ మీరా తమ గ్రామంలో వారం రోజులుగా పిచ్చి కుక్కలు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ, ఎంపిఓ లకు రాస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం శివారు లాల్లతండ నివాసులు, గ్రామంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతూ, అమ్మకాలు చేస్తున్నారని, ఈ భూమిని కాపాడి ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 13 కు చెందిన ప్రజలు తమకు సీసీ రోడ్డుతో పాటు సైడ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఢాడి లంబాడి హక్కుల సాధన సమితి కార్యదర్శి డీ. శేఖర్ నాయక్ ఖమ్మం గ్రామీణ ప్రాంతంలో మున్నేరు నది సమీపంలో ఉన్న ఢాడి లంబాడ సమాజానికి చెందిన పూర్వీకుల సమాధి స్థలాన్ని రక్షించుటకు ప్రతిపాదిత రిటైనింగ్ వాల్ కు అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్డు, డ్రైనేజ్ కాలువ నమూనా డిజైన్ మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బుర్హాన్ పురంకు చెందిన పి. కృష్ణమూర్తి తనకు పక్షవాతం వచ్చి పది సంవత్సరాలు అవుతుందని దివ్యాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నానని ఇప్పటివరకు మంజూరు కాలేదని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## అప్పుడు షారుక్.. ఇప్పుడు సల్మాన్?

సీనియర్ హీరోల పాలిటి కల్పతరువుగా మారింది లేడీ సూపర్‌స్టార్ నయనతార. మొన్న సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్‌గారు'తో కలిసి సందడి చేసిన ఈ అందాలభామ, ప్రస్తుతం బాలకృష్ణ, మలినేని గోపీచంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమాలో బాలయ్యకు జోడీగా నటిస్తున్నది. త్వరలోనే ఈ సినిమా షూట్‌లో కూడా జాయిన్ కానుంది. ఇదిలావుంటే.. తాజాగా ఈ అగ్రతార మరో ప్రస్టేజియస్ మూవీకి కూడా సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సల్మాన్‌ఖాన్ హీరోగా పైడిపల్లి వంశీ దర్శకత్వంలో టాలీవుడ్ నిర్మాత దిల్‌రాజు నిర్మించనున్న బాలీవుడ్ సినిమాలో నయనతార కథానాయికగా ఎంపికైందట. ఇప్పటికే షారుక్‌ఖాన్‌కు జోడీగా 'జవాన్' చిత్రంలో నటించి, బాలీవుడ్‌లో భారీ విజయాన్ని అందుకున్నది నయనతార. ఇప్పుడామె సల్మాన్‌తో జతకట్టనుండటం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం సల్మాన్ 'మాతృభూమి' అనే సినిమా చేస్తున్నారు. అది పూర్తయిన వెంటనే వంశీ పైడిపల్లి ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్తుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సివుంది.


## 'సైరాట్' దర్శకుడితో విజయ్ వర్మ 'మట్కా కింగ్'.. టీజర్ రిలీజ్



వైవిధ్యమైన పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు విజయ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు మేకర్స్ అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ క్రైమ్ డ్రామా సిరీస్ 'మట్కా కింగ్' విడుదలకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక ప్రైమ్ వీడియో ఈ సిరీస్ త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతుండగా.. టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 1960ల నాటి ముంబై నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. ఒక సాధారణ కాటన్ ట్రేడర్.. అప్పట్లో ముంబైని షేక్ చేసిన 'మట్కా' సామ్రాజ్యాన్ని ఎలా సృష్టించాడు, ఆ తర్వాత ఎలాంటి పరిణామాలు ఎదురయ్యాయి అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సిరీస్ రూపొందింది. ఇందులో విజయ్ వర్మ లీడ్ రోల్ పోషిస్తున్నారు. 'సైరాట్' సినిమా డైరెక్టర్ నాగరాజ్ మంజులే ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్ఆర్ఆర్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది.

## 'కల్కి 2' షూటింగ్‌లో భైరవ ఎంట్రీ ఎప్పుడు..

### ఆ 20 నిమిషాలకి గూస్‌బంప్స్ గ్యారెంటీ



పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్ చిత్రాల్లో కల్కి 2 ఒకటి. ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్విన్ రూపొందిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఇప్పటికే షూటింగ్ దశలో వేగంగా ముందుకెళుతుంది. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, లోకనాయకుడు కమల్ హాసన్ ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొన్నట్టు సమాచారం. వీరి సీన్స్ పూర్తి అయిన తర్వాత ఇప్పుడు అందరి దృష్టి ప్రభాస్ ఎప్పుడు సెట్స్‌లోకి అడుగుపెడతాడన్న దానిపై నిలిచింది. తాజా సమాచారం ప్రకారం, 'డార్లింగ్' ప్రభాస్ ఏప్రిల్ 10 నుంచి షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆయన పాత్ర 'భైరవ'కు సంబంధించిన కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్‌లో తెరకెక్కించనున్నారు. ఈ షెడ్యూల్ ఎన్ని రోజులు కొనసాగుతుందో మాత్రం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇక ప్రభాస్ ప్రస్తుతం ఇతర ప్రాజెక్టులతో కూడా బిజీగా ఉన్నాడు. దర్శకుడు హను రాఘవపూడి, అలాగే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వాల్లో తెరకెక్కుతున్న చిత్రాల్లో ఆయన నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుల మధ్య సమన్వయం చేసుకుంటూ 'కల్కి 2' షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. భారీ బడ్జెట్, స్టార్ కాస్ట్, విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ ఎపిక్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం సృష్టించిన హైప్‌ను మించి సీక్వెల్ ఉండబోతుందనే నమ్మకంతో అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ పూర్తి స్థాయిలో షూటింగ్‌లోకి ఎంటర్ అయిన తర్వాత 'కల్కి 2' మరింత వేగం అందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

డెప్త్ తక్కువగా ఉందని మొదటి భాగంపై కొంతమంది అభిప్రాయపడిన నేపథ్యంలో, ఇప్పుడు కల్కి 2లో ఆ లోటును భర్తీ చేసేలా భారీ స్థాయిలో మహాభారత ఎపిసోడ్‌ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సీక్వెల్‌లో దాదాపు 20 నిమిషాల పాటు కొనసాగే మహాభారత ఘట్టాలు ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. మొదటి భాగంలో కేవలం కొన్ని నిమిషాల పాటు మాత్రమే చూపించిన కురుక్షేత్ర యుద్ధం సన్నివేశాలు, ఈసారి మరింత విస్తృతంగా, గ్రాండ్‌గా తెరపై ఆవిష్కరించబోతున్నారని టాక్. ముఖ్యంగా అశ్వత్థామ శాపం, కర్ణుడు వీరత్వం, శ్రీకృష్ణుడు వ్యూహాలు వంటి కీలక అంశాలను ఈ ఎపిసోడ్‌లో చూపించనున్నట్లు సమాచారం. పురాణ కథనాలను ఆధునిక సైన్స్ ఫిక్షన్‌తో మేళవించిన తీరు భారతీయ సినీ చరిత్రలో కొత్త ట్రెండ్‌ను సృష్టించవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ 20 నిమిషాల ఎపిసోడ్ థియేటర్లలో ప్రేక్షకులకు విభిన్నమైన విజువల్ అనుభూతిని అందించడమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద భారీ రికార్డులకు దారి తీసే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# గ్లోబల్ స్టేజ్‌పై మెరిసిన ప్రియాంక చోప్రా ...

## హాలీవుడ్ పాప్ స్టార్ పట్టించుకోలేదంటూ ట్రోలింగ్

ప్రపంచ వేదికలపై భారతీయులు సత్తా చాటుతుంటే గర్వపడాల్సిన సమయంలో, వారినే తక్కువ చేయాలనే ధోరణి ఎంతవరకు సమంజసం అనే చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఈ వివాదానికి కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ నుంచి గ్లోబల్ ఐకాన్‌గా ఎదిగిన ప్రియాంక చోప్రా. ఇటీవల మిలన్లో జరిగిన ప్రతిష్టాత్మక బల్గారీ జ్యువెలరీ ఈవెంట్‌లో ప్రియాంక తన స్టైల్, గ్రేస్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. అయితే ఆ వేడుకలో తీసిన ఒక వీడియోను ఆధారంగా చేసుకుని, హాలీవుడ్ పాప్ స్టార్ దువా లిపా ఆమెను పట్టించుకోలేదంటూ కొందరు నెటిజన్లు ట్రోలింగ్ మొదలుపెట్టారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీశాయి.

ఈ ట్రోలింగ్‌పై సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ విశ్వాస్ వర్మ తీవ్రంగా స్పందించారు. "ఒక భారతీయుడు విదేశాల్లో విజయాన్ని సాధిస్తే మనం ప్రోత్సహించాలి. కానీ మనవాళ్లే ప్రియాంక స్థాయిని ప్రశ్నిస్తూ విమర్శించడం బాధాకరం" అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రియాంక ఫొటోలు, వీడియోలను వాడుకుని మిలియన్ల వ్యూస్ సంపాదించే పాపరాజీ పేజీలు కూడా ఆమెను అవమానించే విధంగా పోస్టులు చేయడం "విషపూరితమైన మనస్తత్వం"కి నిదర్శనమని ఆయన విమర్శించారు. విశ్వాస్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలకు మంచి స్పందన లభించింది. ముఖ్యంగా ఈ వీడియోను ప్రియాంక చోప్రా స్వయంగా లైక్ చేయడం గమనార్హం. అలాగే ప్రముఖ నటి రవీనా టాండన్, హర్లీన్ సేథి కూడా ఈ వీడియోకు మద్దతు తెలపడం ద్వారా ట్రోలింగ్‌కు వ్యతిరేకంగా నిలిచారు.

ప్రియాంక చోప్రా ప్రస్తుతం బల్గారీ బ్రాండ్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా ఉన్నారు. అంటే ఆమె కేవలం ఈవెంట్‌కు హాజరైన అతిథి మాత్రమే కాదు, ఆ బ్రాండ్‌కు ముఖచిత్రం. అదే వేదికపై అన్నా హతావే, జేక్ గిలెన్‌హాల్ వంటి హాలీవుడ్ అగ్ర తారల సరసన సమాన హోదాలో నిలిచారు. ఇలాంటి స్థాయిలో ఉన్న వ్యక్తిని గుర్తింపు లేని వ్యక్తి గా చూపించే ప్రయత్నాలు ఆమె సాధించిన విజయాలను అవమానించడమేనని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. 2015లో క్వాంటికోతో



హాలీవుడ్‌లో అడుగుపెట్టిన ప్రియాంక, తర్వాత 'బేవాచ్', 'మ్యాట్రిక్స్' సిరీస్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇటీవల ది బ్లఫ్ చిత్రంలో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం తన భర్త నిక్ జోనాస్, కుమార్తె మాల్తీ మేరీతో కలిసి అమెరికాలో నివసిస్తున్న ప్రియాంక, ప్రపంచ వేదికలపై భారతీయుల ప్రతిష్టను పెంచుతున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103